


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 314 | ది. 13-2-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## 23వ తేదీన జనసేన శాసనసభా పక్ష సమావేశం

**మంగళగిరి, ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** ఈ నెల 23వ తేదీన జనసేన శాసనసభా పక్ష సమావేశాన్ని నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఆ రోజు సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తారు. 24వ తేదీ నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మొదలుకాబోతున్నాయి. ఈ క్రమంలో పార్టీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుడితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఎంపీలు కూడా పాల్గొంటారు..

## ఉచితాలు ఇస్తే.. ప్రజలు పని చేసేందుకు ఇష్టపడరు - సుప్రీంకోర్టు



**దిల్లీ,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు వీటిని ప్రకటించే పద్ధతి మంచిది కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్ పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది.

**ఉచిత పథకాలు మంచివి కావు..** దురదృష్టవశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభు త్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..? ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు" అని జస్టిస్ బీఆర్.గవై, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.కేంద్ర ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్ ను పూర్తి చేసే పనిలో ఉందన్నారు. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకట రమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ ఈ నిర్మూలన మిషన్ ఎంత కాలం పాటు పని చేస్తుందో తెలియ జేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్ మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని గౌరవ జడ్జి వాయిదా వేశారు.

## మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్..
## చంద్రబాబు ఫోన్ ఎత్తని పవన్ కళ్యాణ్.. అదే కారణమా?

**అమరావతి, ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** ఏపీ రాజకీయాల్లో రకరకాల పరిణామాలు జరుగుతున్నాయి. మరోవైపు కూటమి ప్రభుత్వం ఈరోజుతో ఎనిమిది నెలల పాలన పూర్తి చేసుకుంది. నిన్ననే సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్షను ఏర్పాటు చేశారు. దీనికి డిప్యూటీ సీఎం పవన్ హాజరు కాలేదు. కానీ ఆయన అనారోగ్యంతో బాధపడుతుండడంతోనే గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. మరోవైపు ఈరోజు పవన్ కళ్యాణ్ దక్షిణాది రాష్ట్రాల ఆలయ సందర్శనకు బయలుదేరారు. హైదరాబాద్ నుంచి కొద్దిసేపటి కిందట కేరళ చేరుకున్నారు. అయితే అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మొన్న మంత్రి ఒక సమావేశానికి, నిన్న ఉన్నత స్థాయి సమీక్షకు గైర్హాజరు కావడం ఏంటి...? ఈ రోజు ఆలయాల సందర్శనకు బయలుదేరడం ఏంటి ..? అన్న చర్చ నడుస్తోంది. కూటమిలో ఏమైనా విభేదాలు ఉన్నాయా..? అందుకే ఆయన అలా వ్యవహరిస్తున్నారా...? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా అనేక రకాల ప్రచారాలు జరుగుతున్నాయి అనారోగ్యంతో పవన్ గత కొద్ది రోజులుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జ్వరంతో పాటు వెన్ను నొప్పితో బాధపడుతున్నట్లు టాక్ నడిచింది. కార్యాలయ అధికారుల సైతం ఇదే విషయాన్ని ప్రకటించారు. మొన్నటికి మొన్న మంత్రివర్గ సమావేశానికి సైతం పవన్ హాజరు కాలేదు. తాజాగా చంద్రబాబు క్యాబినెట్ సహచరులు, శాఖల కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సైతం పవన్ హాజరు కాలేదు. ఈ సమయంలో మంత్రి మనోహర్ జోక్యం చేసుకొని పవన్ అనారోగ్యంతో బాధపడుతున్నారని.. అందుకే హాజరు కాలేదని తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ తో మాట్లాడేందుకు ప్రయత్నించానని చెప్పారు. కానీ ఆయన అందుబాటులోకి రాలేదని.. ఇప్పుడు ఎలా ఉన్నారు అంటూ మనోహర్ వద్ద ఆరా తీశారు. తాను స్వయంగా ప్రయత్నించిన పవన్ అందుబాటులోకి రాలేదని చంద్రబాబు బాహటంగానే చెప్పడం ఇప్పుడు చర్చకు దారితీసింది.

**రేటింగ్స్ ఇవ్వడం పై ఆగ్రహమా..?..** మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు మంత్రులకు రేటింగ్స్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే



పవన్ లేని సమయంలో ర్యాంకుల ప్రకటనపై జనసేనతో పాటుగా రాజకీయంగాను చర్చ జరిగింది. అయితే ఇంతలో శాఖలకు సంబంధించి కార్యదర్శులతో సమావేశం జరిగింది. పవన్ కళ్యాణ్ నిర్వర్తిస్తున్న శాఖలకు సంబంధించి ఫైళ్ల పెండింగ్ పై చర్చకు వచ్చింది. ఇదే సమయంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రులకు ర్యాంకింగ్స్ ఇవ్వడం వెనుక అనేక కారణాలు ఉన్నాయని.. ఎవరిని తక్కువ చేయడమో.. ఎవరిని ఎక్కువ చేయడమో అన్నది ఉద్దేశం కాదని చెప్పుకొచ్చారు చంద్రబాబు. దీంతో సీఎం కామెంట్స్ సైతం వైరల్ అయ్యాయి. అత్యున్నత సమావేశానికి గైర్హాజరవుతూ పవన్ కళ్యాణ్ ఆలయాల సందర్శనకు వెళ్లడం ఏంటి అనేది ఇప్పుడు ప్రశ్న.

**అనేక రకాల అనుమానాలు..** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల జరిగిన పరిణామాలతో కలత చెందారని.. ఆగ్రహంగా ఉన్నారని ప్రచారం నడుస్తోంది. గత కొంతకాలంగా కూటమిలో కొద్దిపాటి విభేదాలు నెలకొన్నాయి. పవన్ కళ్యాణ్ తో చర్చించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారు అనేది జనసేన వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. ఈ నేపథ్యంలో ఏకంగా సీఎం చంద్రబాబు.. తాను ప్రయత్నించినా పవన్ కళ్యాణ్ అందుబాటులోకి రాలేదని చెప్పడంతో ఈ అనుమానాలు మరింత పెరిగాయి. కూటమి తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

## ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి...
- జీవనశైలి మార్చుకోవాలి
- ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక కార్యక్రమాలు...ప్రజలకు డిజిటల్ హెల్త్ కార్డులు
- తక్కువ ఖర్చుతో పేదలకు నాణ్యమైన వైద్యం కోసం రూ.1618 కోట్లతో ఎయిమ్స్ నిర్మాణం
- మంగళగిరి ఎయిమ్స్‌కు గత ప్రభుత్వం నీళ్లివ్వకుండా వేధింపులు.. అధికారంలోకి రాగానే సమస్యను చక్కదిద్దాం
- వైద్య రంగంలో కిమ్స్‌ది ప్రత్యేక స్థానం...అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చింది
- గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు





**గుంటూరు,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజ నిర్మాణమే నినాదంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడిందని, ముఖ్యంగా వైద్యరంగం కుదేలైందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించే దిశగా కసరత్తు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. గుంటూరులో కిమ్స్ శిఖర ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...మంగళగిరి ఎయిమ్స్‌కు చుక్క నీరివ్వలేని వారు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర విజన్ 2047తో 15% వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తున్నామన్నారు.

**వైద్యరంగంలో కిమ్స్ ది ప్రత్యేక స్థానం..** '2000 సంవత్సరంలో నెల్లూరులో నేను కిమ్స్ ‌న ప్రారంభించాను. కిమ్స్ వ్యవస్థాపకులు బొల్లినేని భాస్కరరావు ఎదిగిన తీరు స్ఫూర్తి దాయకం. 25 ఏళ్లలో 5 వేల పడకలకు ఆసుపత్రులను విస్తరించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళలో కిమ్స్ సేవలు అందుతున్నాయి. నెల్లూరు, రాజమండ్రి, విశాఖ, శ్రీకాకుళం, ఒంగోలు, అనంతపురం, కర్నూలులో కిమ్స్ ఏర్పాటు చేశారు. అలాగే రూ.25 వేల కోట్ల మార్కెట్ షేరు సాధించారు. చెప్పిన మాటలు చేసి చూపిస్తేనే విశ్వసనీయత వస్తుందనడానికి కిమ్స్ భాస్కర రావు ఉదాహరణ. నేడు హెల్త్ కేర్‌లో దేశంలోనే కిమ్స్ మంచి చైన్‌గా తయారైంది. క్రమశిక్షణతో బొల్లినేని ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకం. ఆస్పత్రిలో ప్రతి ఒక్కరికీ షేర్ ఇచ్చారు. 10 వేలమంది కిమ్స్‌లో పెట్టుబడులు పెట్టారు. సంస్థ బాగుండాలంటే అందులో పనిచేసే వ్యక్తుల భాగస్వామ్యం కూడా అవసరమే. తనతో పనిచేసే సిబ్బందిని కలుపుకుని ముందుకెళ్లబట్టే కిమ్స్ ప్రతిష్టాత్మకంగా మారింది. అధునాత సాంకేతికతతో కార్డియాక్, ఆంకాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, అవయవ మార్పిడి సహా 25 సూపర్ స్పెషాలిటీ సేవలు అందిస్తున్నారు. మోకాలి మార్పిడి కోసం రోబోటిక్ సిస్టమ్ అందుబాటులోకి తెచ్చారు. అదనపు రేడియేషన్ ప్రమాదం లేకుండా మెడికల్ టెక్నాలజీ తెచ్చారు' అని సీఎం అన్నారు.

**ఆరోగ్యంపై అవగాహన పెరగాలి..** 'ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన పెరగాలి. జీవనశైలి మార్చుకోగలిగితే డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. 1985లో గుండె ఆపరేషన్ కోసం మా మామ ఎన్టీఆర్ అమెరికా వెళ్లారు. మా అత్త బసవతారకం క్యాన్సర్‌తో చనిపోయారు. క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో బసవతారకం పేరుతో క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేశారు. నందమూరి బాలకృష్ణ బసవతారకం ఆస్పత్రిని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. రాబోయే రోజుల్లో డేటా కూడా చాలా ముఖ్యంగా మారుతోంది. మన దగ్గర ఎన్ని కోట్లు ఉన్నాయన్నకాదు ఎంత డేటా ఉందనేది ముఖ్యం. దేశంలో ఎవరి దగ్గర లేని డేటా కిమ్స్ దగ్గర ఉంది. రాబోయే రోజుల్లో డేటానే ప్రపంచాన్ని ఏలబోతోంది. భవిష్యత్‌లో వైద్య రంగంలో డేటా కింగ్‌గా కిమ్స్ భాస్కరరావు మారబోతున్నారు. భారతీయులు అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టించబోతున్నారు.. ఆయుష్మాన్ భారత్‌లో మేము భాగస్వాములమయ్యాము. రోగులకు డిజిటల్ హెల్త్ కార్డులిచ్చి మెరుగైన సేవలు అందిస్తాము. రాష్ట్రంలో 90 శాతం వ్యాధులు ఎలాంటివి వస్తున్నాయి, వాటిని నివారణకు ఏం చేయాలనే దానిపై దృష్టి పెడుతున్నాం. ఈ క్రమంలోనే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. ఇందులో ఏపీని నెంబర్ వన్ చేస్తాం. ప్రధాని పిలుపుతో ఏపీని గ్రీన్ ఎనర్జీకి కేంద్రంగా మార్చబోతున్నాము. ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నాం. పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

**సుస్థిర పాలనతోనే అభివృద్ధి..** 'ప్రతి ఒక్క కుటుంబంలో ఐటీ వ్యక్తి ఉండాలని 1995లోనే చెప్పాను. నా పిలుపును ఎందరో స్ఫూర్తిగా తీసుకున్నారు. నేడు ప్రపంచంలోనే ఎక్కువ ఆదాయం సంపాదించే వారిలో మన భారతీయులు ముందుతున్నారు. వీరిలో ఏపీ పౌరులకే ఎక్కువ ఆదాయం వస్తోంది. నాడు నేను ఐటీ...నేడు ఏఐని ప్రమోట్ చేస్తున్నాను. ప్రతి ఒక్కరూ ఏఐ ఉపయోగించుకోవాలి. ప్రపంచాన్ని ఏఐనే శాసించబోతోంది. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిర పాలన ఉన్న చోటే సంక్షేమం, అభివృద్ధి జరగుతాయి. అది మన ప్రధాని నరేంద్రమోదీ చేతల్లో చూపించారు. 2004లోనూ టీడీపీ అధికారంలోకి వచ్చి ఉండుంటే ఏపీ అగ్రభాగాన ఉండేది. 2019లో గెలిచినా ఇంతటి విధ్వంసం జరిగేది కాదు. విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్రం ఎయిమ్స్ కేటాయించింది. రూ.300 కోట్ల విలువ చేసే 183 ఎకరాల భూమిని ఎయిమ్స్‌కి కేటాయించాను.

## చిన్నపత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మరింత ప్రచారం కల్పించాలి

- యూనియన్ అన్నీ ఏకతాటిపైకి రావాలి - సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి
- ఏపీఎస్ఎస్ డైరీని ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారథి
- త్వరలో జర్నలిస్టుల, పత్రికల సమస్యలన్నీ పరిష్కరిస్తామని పాత్రికేయులకు మంత్రి హామీ...





**అమరావతి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని చిన్నపత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మరింత ప్రచారం కల్పించడంతో పాటు లబ్ధిదారులకు వాటి సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం సాయంత్రం వెలగపూడిలోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం 2025 డైరీని మంత్రి పార్థసారథి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం పనితీరుపై ఎప్పుడూ విమర్శలే కాకుండా.... సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో ప్రత్యేక కథనాలు రాయడం వల్ల లబ్ధిదారుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని మంత్రి పార్థసారథి అభిప్రాయపడ్డారు. చిన్నపత్రికలు ప్రధానంగా మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలలో ప్రాచుర్యంలో ఉన్నందున ఆయా జిల్లా ప్రజలకు మరింత చేరువ కావడానికి కృషి చేయాలన్నారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు పోషిస్తున్న పాత్ర ఎంతో అభినందనీయమని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో కొంతమంది స్వప్రయోజనాలకోసం ప్రాకుల్లాడుతూ.. తమకు ఇష్టంవచ్చినట్లు వార్తా కథనాలు ప్రచురిస్తూ.. ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాల్లో ముందున్నారని, అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని చురకలు అంటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్రంలోని ప్రతికల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలన్నా కృత నిశ్చయంతో ఉన్నారని.. అందుకు సంబంధించిన శుభవార్త మీరంతా త్వరలో వింటారని మంత్రి అన్నారు. గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో వార్తాపత్రికలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న విషయాన్ని మంత్రి కొలుసు పార్థసారథి ఈ సందర్భంగా గుర్తు చేశారు. పత్రికలంటే సీఎం చంద్రబాబుకు ఎంతో గౌరవమని, పాత్రికేయులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఆయన ఉన్నారని అన్నారు. ప్రభుత్వంపై ఏదైనా వ్యతిరేకమైన కథనం ప్రచురించినట్లయితే.. దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేయించే తత్వం ముఖ్యమంత్రిదని.. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వంపై విమర్శలు చేస్తే.. వారిని జైలుకు పంపిన దాఖలాలు ఉన్నాయని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో రకరకాల పేర్లతో లెక్కకు మించి ఎన్నో జర్నలిస్టుల యూనియన్లు ఉన్నాయని.. యూనియన్‌లు అంతా కలిసికట్టుగా ఏకతాటిపైకి వస్తే.. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి ఎంతో సులువుగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇబ్బడి ముబ్బడిగా యూనియన్‌లు ఉంటంతో... పరిష్కారానికి ఆస్కారం ఉండటం లేదని... తద్వారా రాష్ట్రంలోని జర్నలిస్టు మిత్రుల సమస్యలు ఎక్కడవి అక్కడే నిలిచిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే సమస్యపై వివిధ సంఘాల పేరుతో ప్రభుత్వానికి వినతి ప్రతాలు ఇవ్వడం మూలంగా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని మంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో మీడియా స్నేహితులంతా... ఏకతాటిపైకి రావడం ఎంతో అవసరమని, అలా చేయడం వల్ల సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం మరింత వేగవంతం అవతుందని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం డైరీ - 2025 ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు కూర్మా ప్రసాద్ బాబు, ముఖ్య సలహాదారుడు వి.వి.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రామ్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రూ.2,378 కోట్ల గృహ నిర్మాణ నిధులు మురిగిపోయాయి

- గృహ నిర్మాణ నిధులు రూ.3,598 కోట్లను మళ్లించి నిరుపేదలకు అన్యాయం చేసింది
- గత తప్పిదాలను సరిదిద్దుతూ అర్హులు అందరికీ గృహాల మంజూరీకై చర్యలు చేపట్టాం
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వ హయాంలో సకాలంలో ఇళ్లను పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు రూ.2,378 కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయాయని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవేదన వ్యక్తం చేశారు. గృహ నిర్మాణ నిధులు దాదాపు రూ.3,598 కోట్లను మళ్లించి నిరుపేదలకు ఎంతగానో అన్యాయం చేసిన ఘనత గత ప్రభుత్వానిదే అని ఆయన తప్పు పట్టారు. నిరుపేదలు అందరికీ శాశ్వత గృహ వసతి కల్పించడంలో పూర్తి స్థాయిలో విఫలమైన గత ప్రభుత్వం తమ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందని ఆయన అసహనాన్ని వ్యక్తం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు గృహ నిర్మాణాలపై కేంద్రం రూ.20,726 కోట్లు రాష్ట్రానికి కేటాయిస్తే, ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోకపోవడమే కాకుండా ఇళ్లను సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు రూ.2,378 కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయాయన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 2018 లో ఆవాస్ సర్వే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి పి.ఎం గ్రామీణ %-% 1.0 క్రింద 3,18,987 మంది లబ్ధిదారులను గుర్తించి కేంద్ర వెబ్ సైట్లో ఫీడ్ చేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పోర్టల్ నుండి 1,39,243 మంది లబ్ధిదారులను తొలగించి వారికి అన్యాయడం జరిగిందన్నారు. కేంద్ర పోర్టల్లో మిగిలిన 1,79,744 మంది లబ్ధిదారుల్లో 1,79,060 మంది లబ్దిదారులకు 2021-22 సంవత్సరంలో కేంద్రం ఇళ్లను కేటాయించిందన్నారు. ఇంకా ఆ కేంద్ర పోర్టల్లో మిగిలి ఉన్న 684 మంది లబ్ధిదారుల్లో 505 మందికి ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించడం జరిగిందన్నారు. ఈ విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని అంతా వక్రీకరిస్తూ తమ ప్రభుత్వం పై బురద జల్లే విధంగా ప్రవర్తించడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా 2014-19 మద్యకాలంలో తమ ప్రభుత్వం ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణ పథం క్రింద ప్రతి గృహానికి రూ.2.50 లక్షల మేర రాష్ట్ర నిధులను మంజూరు చేయడమే కాకుండా అదనంగా ఎస్సీ లకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు మరియు పి.వి.టి.జి.లకు రూ.1.00 లక్షను అందజేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం ప్రతి గృహానికి కేంద్రం ఇచ్చిన రూ.1.50 లక్షలకు అదనంగా కేవలం రూ.30 వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు.

**అర్హులు అందరికీ శాశ్వత గృహ వసతి..** వచ్చే ఐదేళ్లలో అర్హత ఉన్న ప్రతి పేదవానికి శాశ్వత గృహ వసతి కల్పించాలనే దృడనిశ్చయంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. పి ఏం.గ్రామీణ %-% 1.0 పథకం వాస్తవానికి ఈ ఆర్థిక సంవత్సరాంతానికి పూర్తి కావాల్సి ఉందని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో ఆ పథకాన్ని 2025 డిశంబరు వరకూ పొడిగించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద తమ ప్రభుత్వం 1.15 లక్షల గృహ నిర్మాణాలను

- 2లో

# మెడికల్ కాలేజ్ లను యథావిధిగా కొనసాగించాలి

● ప్రజలకు మెరుగైన వైద్యం అందాలంటే ప్రభుత్వం వైద్య విద్య కు ప్రాధాన్యత ఇవ్వాలి. ● ముఖ్యమంత్రి కి రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.



**అనంతపురం,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్ లను పూర్తి చేయండి. ఇది ప్రభుత్వం యొక్క బాధ్యత ఇది ఎవరి సొంతం కాదు. వ్యక్తి గత ద్వేషాలకు వెళ్లకుండా గత ప్రభుత్వంలో ప్రజల కోసం తీసుకొన్న మంచి నిర్ణయాలను కొనసాగించండి. అదే విధముగా ప్రజలకు నష్టం కలిగే వాటిని రద్దు చేయండని ముఖ్యమంత్రికి రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వైద్యం చాలా ముఖ్య మైన అంశం ఇందులో రాజకీయము వద్దని,ఇప్పటికే రాష్ట్రంలో సరైన వైద్యం లేక తెలంగాణకు, కర్ణాటక రాష్ట్రంకు ఎన్నో ఇబ్బందులు పడి వెళుతున్నారన్నారు. ఇలా అనేకమంది ప్రాణాలు కూడా కోల్పోయిన పరిస్థితి కూడా మనం చూస్తా వున్నామని, సకాలంలో వైద్యం అందక పోవడం ఒక కారణం అయితే, పక్క రాష్ట్రంకు వెళ్లి వైద్యం చేయించు కోలేక పేద, మధ్యతరగతి ప్రజల ప్రాణం గాలిలో కలిసి పోతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితి లో రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజ్ లను కొనసాగిస్తే ఇంకా పెద్ద ఎత్తున వైద్యులు ప్రజలకు అందుబాటులోకి వస్తారన్నారు. ప్రజల కు సకాలంలో సరైన వైద్యం కూడా అందుతుందన్నారు. ఇది ప్రభుత్వంకు భారం కాదు. ఎందుకంటె మూడు లక్షల కోట్ల బడ్జెట్ లో రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే కాలేజ్ నిర్మాణాలను పూర్తి చేసే బాధ్యత తీసుకొంటుందన్నారు. ఇది ప్రజా సంక్షేమ కోసం అమలు చేయండని లేదా కొన్ని తోక పత్రికల వార్తలను పరిగణలోకి తీసుకొని పాలనా కొనసాగిస్తే ప్రజా తిరుగుబాటు చూడా వల్సి వస్తుందని నాగరాజు హెచ్చరించారు.. అలా జరగకుండా ముఖ్యమంత్రి పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమము దృష్టిలో పెట్టుకొని మెడికల్ కాలేజ్ లను కొనసాగించాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు ఇది ఒక సామాజిక బాధ్యతగా తెలిపారు.

# ప్రధమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

● శ్రీ సూర్య లక్ష్మీనారాయణ ● ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో కలియుగ వైకుంఠధామం అయిన శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దశావతార అష్టలక్ష్మి సహిత నవగ్రహ క్షేత్ర దేవాలయం నందు ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు 15 వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగనున్నట్లు ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు మీడియా సమావేశంలో తెలిపారు. స్వస్తిశ్రీ చంద్రమనేన క్రోధినామ సంవత్సర మాఘమాసం బహుళ తదియ చవితి పంచిమ తిథులలో అనగా స్థిరవారము ఆదివారం సోమవారం 15 16 17 తేదీలలో వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో రంగ రంగ వైభవంగా బ్రహ్మోత్సవ కార్యక్రమాలు జరగనున్నట్లు ఆయన చెప్పారు. శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దశావతార అష్టలక్ష్మి సహిత నవగ్రహ రుద్ర గ్రామ నాభిశిల శీతల పరమేశ్వరి మరియు ముత్యాలమ్మ దేవతల ప్రథమ బ్రహ్మోత్సవాలకు అందరూ హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా మహా అన్న సంతర్పణ కార్యక్రమం

● శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ చైర్మన్ దాగం సత్యనారాయణ



**విస్సన్నపేట,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి సన్నిధిలో మాఘ శుద్ధ పౌర్ణమి శుభదినం సందర్భంగా మహా అన్నసంతర్పణ కార్యక్రమ నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త దాగం సత్యనారాయణ తెలియజేశారు. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమి శుభదినాన అన్నదాన కార్యక్రమం దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# తప్పి పోయిన బాలుని తల్లి వద్ద కు చేర్చిన ఎస్. ఐ అర్జున్



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి పెద్ద తిరుణాళ్ళలో మంగళవారం రాత్రి తప్పి పోయిన చిన్నారు బాలుని గంటల వ్యవధి లోనే పోలీసులు ఏర్పాటు చేసిన సిసి కెమో రాలు పరిశీలించి తప్పి పోయిన బాలుని గుర్తించి వారి తల్లి దండ్రుల కు అప్పగించి న ఎస్ ఐ అర్జున్,గంటల వ్యవధి లోనే చినారుని కనుగొని అప్పచెప్పడం తో ఎస్ ఐ., పోలీసు వారికి తల్లిదండ్రులు ధన్యవాదములు తెలిపారు.

# రీ సర్వే కార్యక్రమం పరిశీలన

● మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వేమిరెడ్డిపల్లి గ్రామంలో రి సర్వే కార్యక్రమాలను మండల తాసిల్దార్ కె లక్ష్మి కళ్యాణి పరిశీలించారు. అనంతరం నరసాపురం సచివాలయం ను పరిశీలించి రిజిస్టర్ లు ప్రతి ఒకటి మైంటెన్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుజాత పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన పట్టణ అధ్యక్షురాలుగా కొమ్మూరి విజయదుర్గ



**పెడన,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ, వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన పట్టణ అధ్యక్షురాలుగా కొమ్మూరి విజయదుర్గను ఎంపిక చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కృష్ణాజిల్లా గవర్నర్ అన్నం సునీత. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా, శ్రీ వాసవి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు విజయదుర్గకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. వాసవి క్షేత్రం ప్రధానార్చకులు స్వర్ణ సాయిబాబు ఆశీర్వచనములతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి మాట్లాడుతూ ఏ కార్యక్రమమైనా నిస్వార్థ సేవయే తన కర్తవ్యం గా అంకితభావంతో పని చేసే విజయదుర్గ నాయకత్వంలో వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు అందరికీ ఆదర్శంగా నిలిచి మంచి గుర్తింపు పొందాలని అందుకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని డా. కొల్లూరి అన్నారు. ఈ సందర్భంగా విజయదుర్గ మాట్లాడుతూ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు అధ్యక్షురాలుగా పదవి పొందటానికి సిఫార్సు చేసిన డా. కొల్లూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పూర్తి కార్యవర్గాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత గౌరవ అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మి తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి ఉపాధ్యక్షురాలు జవ్వాజి మాధవి, కొమ్మూరి సుమన కార్యదర్శిలు తమ్మన పుష్పవల్లి, కొమ్మూరి సంధ్యారాణి కార్యవర్గ సభ్యులు కొల్లూరి అపర్ణ, మామిడి లక్ష్మి, కోడూరి మణి, పొట్టూరి లక్ష్మి శ్రీ వాసవి మాత భక్తులు సావిత్రి, శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా తిరుపతమ్మ కళ్యాణం





అమ్మ వారి సన్నిధి లో సత్యవాణి



అమ్మ వారికి పట్టు వస్త్రాలు అందజేస్తున్న ఏ సీ పీ, సీ ఐ, ఎస్ ఐ.,ఆలయ ఈ ఈ రమా తదితరులు



అమ్మ వారికి పట్టు వస్త్రాలు అందజేస్తున్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య దంపతులు

**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ గోపయ్యస్వాముల కళ్యాణం స్వస్తి శ్రీ నామ సం, మాఘ శుద్ధ చతుర్దశి మరియు పౌర్ణమి మంగళవారం రాత్రి 9-32 నిముషాలకు ఆశ్లేష నక్షత్రయుక్త కన్యాలగ్న పుష్కరంశములో కాకాని గోపయ్య స్వామి, కొల్లా తిరుపతమ్మ ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువుగా జరిగింది. స్వామి వారు అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను మేళ్ల తాళ్ళాళ్ళు మంగళవాయి ద్యాలతో ఊరేగించారు. తిరుపతమ్మ వంశీకులు కొల్లా వెంకట చంద్ర మౌళ్లి దంపతులు, గోపయ్య స్వామి వంశీకులు కాకాని వెంకట శ్రీనివాసరరావు దంపతులు,డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వాహ ణాధికారి భూపతి రాజు సత్య నాగ కిశోర్ కుమార్ దంపతులు కళ్యాణ పిఠలపై కూర్చున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య, అమ్మానీ దంపతులు స్వామి వారికి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ వేదిక ముందు కూర్చునారు. వీరితో పాటు చైర్మన్ జంగాల, శ్రీని వాసరరావు, దంపతులు వేదిక ముందు కూర్చున్నారు. ఎన్నికల కోడ్ ఉండటం తో విరు వేదిక ముందు కూర్చు న్నారు. అమ్మ వారి పుట్టింటి తరుపున కొల్లా శ్రీనివాసరరావు అమ్మ వారికి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం లో పాల్గొన్నారు. ఏ సీ పి తిలక్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ పీఠలపై కూర్చున్నారు. అలాగే జగ్గయ్యపేట సీ ఐ. వెంకటేశ్వర రావు దంపతులు,స్థానిక ఎస్ ఐ. అర్జున్ దంపతులు అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమార్పించిన్నారు. వేద పండితులు అనిల్ శర్మ,ఆలయ ప్రధాన అర్చకులు మర్రేబోయిన, గోపి, సూరి ,శ్రీనివాస్, ఆలయ పురోహితులు శివరం బోట్ల అంజే నేయ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. ముందుగా ప్రముఖ అధ్యాత్మిక ప్రవచన కర్త బహుముఖ ప్రజ్ఞ శాలి శ్రీమతి భారతీయం సత్యవాణి, శ్రీ తిరుపతమ్మ సమేత గోపయ్యస్వామి చరిత్ర ను భక్తులకు వివరించారు. నందిగామ ఆర్ డి ఓ, బాలకృష్ణ కూడ పాల్గొన్నారు. సీపీ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో నందిగామ డివిజన్ ఏసీపీ తిలక్, జగ్గయ్యపేట సీ ఐ. వెంకటేశ్వర రావు,నందిగామ సీ ఐ నాయుడు పర్యవేక్షణ లో స్థానిక ఎస్ ఐ. అర్జున్, జగ్గయ్యపేట ఎస్ ఐ.వత్సవాయి, ఎస్ ఐ, చిల్లకల్లు, ఎస్ ఐ, రెడ్డి గూడెం ఎస్ ఐ లు బందోబస్త్ నిర్వహించారు. దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ. రమా, ఏ ఇ. లు.రాజు, అరవింద్,ఏ ఇ ఓ లు ఉమాపతి, తిరుమల రావు లు కళ్యాణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. డాక్టర్ ఇందిర ఆధ్వర్యంలో అమ్మ వారి భక్తులకు వైద్యాసేవలు అంది స్తున్నారు. పంచాయతీ ఈ. ఓ. శ్యాంకుమార్, సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, ఎంపిడిఓ. జి. శ్రీను ఆధ్వర్యంలో పారీ శు ద్యాపనులు చెప్పట్టరు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శాంతి లక్ష్మి,మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి, టీ.డి. పి. నాయకులు చింతల సీతారామయ్య,కర్ల వెంకట నారాయణ, కాకాని శ్రీనివాసరరావు, గింజుపల్లి, గోపి చంద్,చూంచు రమేష్,నల్లపునేని, కొండా, కర్ల నాగేశ్వర రావు,నూతల పాటి, కృష్ణ, మాదినేని, విక్రమ్, వెంకట్రావు, శివా, పొన్నం. బాలాజీ, ఉమ్మినేని. పుల్లయ్య బాబు,లగడ్డ పాటి, ప్రవీణ్,అత్తులురి, అచ్యుత రావు,కొలిపాక, బ్రాహ్మం, నాగేశ్వరావు, ఏలూరి కృష్ణ, శ్రీను తది తరులు పాల్గొన్నారు

# వైభవంగా జల బిందెల మహోత్సవం..



తీన్మార్ బ్యాండ్ బృందం





కోలాట బృందాలు..


**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ళ మహోత్సవాలల్లో భాగంగా రెండోవ రోజు బుధవారం జల బిందెల మహోత్సవం వైభవంగా నిర్వహించారు, ముందుగా కొత్త కుండలను మునేటి జలాలతో నింపి, ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన, గోపి, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం కర్ల, వంశీ యు లు, వడ్లమూడి, సూరంపల్లి, నల్లపు నేని, గజ్జి, వంశీ యు లు జల బిందెలు నెత్తిన పెట్టు కొనే ఆచారం ఉన్నందున కర్ల.వెంకటేశ్వర్లు . వడ్లమూడి.. వడ్లమూడి, ప్రసాద్,సూరంపల్లి.రామకృష్ణ .నల్లపునేని. నితిన్, గజ్జి.శివ కృష్ణ, లు మునేటి జలాలతో నింపిన బిందెలను తల పై పెట్టుకో నీ మెల్లతాళ్ళాలు మంగళ వాయి ద్యాలతో మునేటి నుండి కాజ్ వే పైకి వచ్చారు, ముందుగా ఆలయ ఈ ఓ కిశోర్ కుమార్, ఈ ఈ రమా ప్రత్యేక పూజలు నిర్వహించి లాంచనం గా ప్రారంభించిన్నారు,మునేటి వద్ద నుండి తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వరకు మేళ్ళతాలాలు మంగ ళ వాయి ద్యాలతో, కోలాట ధలాలతో బ్యాండ్ ల తో, కొమ్ము వాయి ద్యాలతో, విజయవాడ కు చెందిన వివిధ కళారుపాలతో దప్పుల వాయి ద్యాలతో జల బిందెలు ఊరేగిస్తూ సాయంత్రానికి ఆలయానికి చేరుకున్నారు,ఆలయ మాజీ చైర్మన్ నూతల పాటి. చెన్న కేశవరావు, కాకాని, శ్రీనివాసరరావు, చుంచు రమేష్, డాక్టర్ కర్ల, కోటేశ్వరరావు,డాక్టర్,తుపాకుల. రామారావు, చుంచు బెనర్జీ, బొల్లం, లింగయ్య,ఆలయ ఏ ఇ ఓ లు ఉమా పతి, తిరు మలేశ్వర రావు, ఏ ఇ. ఓ.లు రాజు, అరవింద్, సూపర్ డెంట్ శ్రీనివాస్ ఆలయ సిబ్బంది మండల ప్రజలు పాల్గొన్నారు..

# ఆనంద్ బాగ్ వెంకన్న ఆలయానికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు



**మల్కాజిగిరి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఉత్తర్వుల ఆదేశాల మేరకు ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ను బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె మోహన్ రెడ్డి ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి సమక్షంలో భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేం కుమార్ , వెంకటేష్ యాదవ్ , జి ఎన్ వి సతీష్ కుమార్ , జి డి సంపత్, గుండా నిరంజన్ ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సానాది శంకర్ , గుడిదేన పద్మావతీ, జెక్కనీ శ్రీధర్ (రాజు) నిజంపురం, మోర పాండు శ్రీకాంత్, వెలమాజాల రవీందర్ రెడ్డి , బొండ్లి కుమార్ సింగ్, వడ్ల ఏగొండ, పెండం అనిత, మన్య హేమంత్ కుమార్,వెంకట స్వామి,కొత్త సంజయ్ కుమార్, బండారు రత్నాకర్ రావు, పిట్ల గణేష్(కన్నా) కమిటీ సభ్యులు 14 మంది వీరి కాల పరిమితి ఒక సంవత్సర కాలం ఉంటుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.

# ముగిసిన ఆరు అంతస్తుల యాదవ భవన్ మౌల్డింగ్ పనులు



**తిరుపతి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో తిరుపతిలోని యాదవ ప్రముఖులు కలసికట్టుగా తిరుపతి నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండ్ కు కూత వేటు దూరంలో స్థలాన్ని సేకరించి భవనాన్ని ప్రారంభించిన విషయం పాఠకులకు తెలిసినదే. ఇందులో భాగంగా బుధవారం ఆఖరు అంతస్థైనా ఆరో అంతస్తు మౌల్డింగ్ పనులు ముగిసినట్లు యాదవ భవన్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే తిరుపతికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, సుధీర ప్రాంతాల నుండి తిరుపతిలో వెలిసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించేందుకు ఎంతోమంది ఇక్కడికి వస్తుంటారని వారందరికీ ఉపయోగపడే విధంగా యాదవ భవన్ నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ యాదవ భవనం మొత్తం ఆరు అంతస్తులలో నిర్మించనున్నారు గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్ 1 ఫ్లోర్ డైనింగ్ మరియు కిచెన్ 2 ఫ్లోర్ సమావేశ మందిరం గాను, మూడు ,నాలు ఐదు అంతస్తులు కాటేజీలుగా నిర్మించనున్నారు .ఎవరైనా యాదవులు సుధుర ప్రాంతం నుండి తిరుమల దర్శనార్థం తిరుపతికి నిత్యం వస్తుంటారు అయితే వారికి ఈ యాదవ భవనంలోని కాటేజీలు ఎంతగానో ఉపయోగపడతాయని అంతేకాకుండా ఎవరైనా తిరుపతిలో సమావేశాలు, ఫంక్షన్లో చేసుకునేందుకు ఎంతో వీలుగా ఉంటాయని ఎంతగానో ఉపయోగపడతాయని కమిటీ సభ్యులు తెలిపారు. యాదవ భవన్ నిర్మాణానికి రాష్ట్ర నలుమూలలో ఉండే యాదవులే కాకుండా పక్క రాష్ట్రాలలో ఉండే యాదవులు సైతం ఎంతోమంది విరాళాలు అందజేస్తున్నారు, ఇదేవిధంగా ప్రతి యాదవులు విరాళాలు అందించి త్వర తగిన పనులు పూర్తయ్యేలా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, వెంకట రామచంద్ర యాదవ్, ఉల్లిపాయల ముని మేఘనాథ యాదవ్ , కట్టా జయరామ్ యాదవ్, చింతా భరణి యాదవ్, జెల్లీ తులసి యాదవ్ , చింతా రమేష్ యాదవ్, అన్నా రామచంద్రయ్య ,అన్నా అనితా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్మోత్సవాలు





**పెడన,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** దేవాంగ కుల మాతృకం శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్ మహోత్సవాలు మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక బ్రహ్మపురములో శ్రీ రామలింగ చౌడేశ్వరి భజన గుడి వద్ద ఊటుకూరి ఏక్నాథ్ సుధీర్ కుమార్ శ్రీమతి హేమ కనకదుర్గ నాగరాణి దంపతులచే నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున ఆన పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే రోజు సాయంత్రం కుల భక్తులు కుమరకం ఊరేగింపుతో ఆలయం వద్దకు బాణాసంచి కాల్చుకుంటూ చేరుకున్నారు. అమ్మవారు ఒక జ్యోతి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ యొక్క అమ్మవారి జ్యోతి ప్రజ్వలన మంగళవారం రాత్రి 12 గంటల 55 నిమిషాలకు ప్రారంభం అయ్యి పట్టణంలో ప్రధాన రహదారుల గుండా ఊరేగింపుగా బయలుదేరారు. ఈ జ్యోతి ఊరేగింపు ముందు దేవాంగ కుల భక్తులు అలుగు సేవ పరాకు (రక్త తర్పణ) చేశారు. అనంతరం బుధవారం ఉదయం వరకు పట్టణంలో ఊరేగింపు నిర్వహిస్తూ పానపూజ కార్యక్రమానికి విముక్తి కలిగించారు. అనంతరం చలువ పందిళ్ళల్లో సుమారు 25వేల మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బందర్ ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి చప్పిడి రాజా ఆధ్వర్యంలో సీఐ ఎస్ఐ సత్యనారాయణ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రూ.2,378 కోట్ల గృహ నిర్మాణ నిధులు మురిగిపోయాయి

● సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 7.35 లక్షల గృహాల్లో 1.50 లక్షల గృహాలను ఈ జూన్ మాసాంతాని కల్లా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా పి.ఏం. %-% 2.0 పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం క్రింద లబ్దిదారులను గుర్తించే సర్వే ఇప్పటికే మొదలైందని, ఇప్పటి వరకూ 11,600 లబ్దిదారులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద కేంద్రం నుండి దాదాపు 5.00 లక్షల గృహాలను మంజూరు చేయించుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నదన్నారు. ఇప్పటికే ఈ పథకం క్రింద 50 వేల గృహాలను మంజూరు చేయడం జరిగిందని, ఈ మార్చి మాసాంతానికి మరో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయించుకోవాలనే లక్ష్యంతో లబ్దిదారులు గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిదని మంత్రి తెలిపారు. పి.యం. అర్బన్ %-% 2.0 లో రూ.2.50 లక్షలు, పి .ఏం. గ్రామీణ %-% 2.0 లో రూ.1.20 లక్షలు యూనిట్ కాస్టుగా కేంద్రం నిర్ధారించిందన్నారు. అయితే ప్రతి యూనిట్ కాస్టు రూ.2.50 లక్షల్లో కేంద్రం రూ.1.50 లక్షలను, రాష్ట్రం రూ.1.00 లక్షలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దీనికి అదనంగా ఎస్సీ లకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు మరియు పి.వి.టి.జి.లకు రూ.1.00 లక్ష మరియు నేత కార్మికులకు రూ. 50 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే ఎస్.హెచ్.జి. గ్రూపు సబ్యులకు రూ.35 వేల ఋణాన్ని 3 శాతం వడ్డీతో ప్రభుత్వం ఇప్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రూ. 35 వేలను రూ.1.00 లక్షకు పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి తెలిపారు.

# కూకట్ పల్లి రోడ్డు ప్రమాదంలో యువతి మృతి.



కూకట్ పల్లి,ఫిబ్రవరి 12 (వార్తప్రభ) :కూకట్ పల్లి వై జంక్షన్ మెట్రో సమీపంలో గుర్తు తెలియని వాహనం టీవీఎస్ స్కూటీని ఢీ కొనడంతో ఓ యువతి మృతి చెందిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మూసాపేట జనతా నగర్ లో నివాసం ఉంటున్న ఎన్ మమత తన స్నేహితుడు నరేష్ తో కలిసి టీవీఎస్ స్కూటీపై మూసాపేట నుంచి కూకట్ పల్లి వై జంక్షన్ వైపు వెళ్తుండగా మెట్రో స్టేషన్ మార్గ మధ్యంలో గుర్తుతెలియని వాహనం టీవీఎస్ స్కూటీని ఢీకొట్టడంతో నరేష్, మమతలు, కింద పడిపోయారు. దీంతో గాయాల పాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించడంతో వైద్యులు పరిశీలించి మమత మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కూకట్ పల్లి పోలీసులు.

# భరత్ నగర్ శ్రీ హరి హర క్షేత్ర ఆలయంలో వైభవంగా శివ మహా పడిపూజ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి12(వార్తప్రభ):**పరమేశ్వరుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో కోహిర్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివ మహా పడిపూజ కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలను తట్టుకొని ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉన్నతంగా రాణించాలని వారందరికీ పరమేశ్వరుని అనుగ్రహం సిద్ధించాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, జగదీష్, సంజీవరెడ్డి,పంతులు ఆంజనేయ చారి,రమేష్, వికే రావు, నాగరాజు, వేణు, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేయూ రిజిస్టర్ అండ్ ప్రిన్సిపాల్ కు శుభాకాంక్షలు

**ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగయ్య**



**తొర్రూర్ ఫిబ్రవరి 12 (వార్తా ప్రభ)** కాకతీయ విశ్వవిద్యాలయంలో నూతనంగా నియమింపబడిన కేయూ రిజిస్టర్, విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ అయినా ఆచార్య వల్లూరు రామచంద్రం, ఆచార్య తాళ్ల పెల్లి మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్. ధర్మారపు నాగయ్య మాట్లాడుతూ మాదిగ జాతి ముద్దుబిడ్డలు మాదిగల్లో ఆణిముత్యాలు జాతి చైతన్యం కోసం అనునిత్యం పరితపిస్తూ శ్రమిస్తున్నారు అని ఆయన తెలిపారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఉన్నత పదవులు చేపట్టి జాతిని జాగృతం చేయవలసిన అవసరం ఎంతో ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపేందర్ మాదిగ, విద్యార్థి నాయకుడు మల్లేష్, పుల్ల కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.


# మెట్రో విస్తరణలో భాగంగా ఫుట్ పాత్ పైన ఆక్రమణలు తొలగింపు



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ):**చందానగర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలు చందానగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగిస్తున్నారు. .మెట్రో స్టేషన్ నుండి మొదలు బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు రోడ్లను ఆక్రమించి డబ్బాలు,ఇతర నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన జీహెచ్ఎంసీ అధికారులు బుధవారం వాటి తొలగింపు ప్రక్రియను చేపట్టారు.మెట్రో విస్తరణలో భాగంగా రోడ్డు ఇరువైపులా తొలగింపులు చర్యలు చేపట్టారు.రోడ్డుపై వ్యాపారాలు చేస్తున్న వారి డబ్బాలు,తోపుడు బండ్లను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ టౌన్ ప్లానింగ్, శానిటేషన్ సిబ్బంది,లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి సమస్య లేకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి

**పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి**



**తొర్రూర్ ఫిబ్రవరి 2 (వార్తా ప్రభ)** పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి సమస్య లేకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు తొర్రురు పట్టణంలోని హరిపిరాల రోడ్ వద్ద ఉన్న మంచినీటి బావిని పెద్ద చెరువు వద్ద ఉన్న మంచినీటి బావిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూతాగునీటి వనరుల స్థితిని పరిశీలించారు నీటి నిల్వలు, నీటి శుద్ధి స్థాయిలను పునర్ పరిశీలించాలన్నారు. వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు.నీటి నిల్వలు తగ్గకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే మరిన్ని తాగునీటి వనరులను ఏర్పాటు చేయాలని, నీటి సరఫరాను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజలకు తాగునీటి సరఫరా విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. తొర్రురు పట్టణం ప్రాంత ప్రజలు వేసవికాలంలో తాగునీటి కొరతకు గురికాకూడదనే లక్ష్యంతో ముందస్తుగా చర్య చేపడుతున్నామన్నారు. నీటి వనరుల సంరక్షణ, మెరుగైన నిర్వహణ, సరైన సరఫరా కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని. ప్రజలకు తాగునీటి విషయంలో ఇబ్బంది కలిగితే ఎవర్ని ఉపేక్షించేది లేదన్నారు. అందుకే, అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,చెదిరాల రవి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో శ్రీ రామ్ నగర్ కాలనీలో పర్యటిస్తా.

**అసంపూర్తిగా మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో పూర్తి చేయిసా- శాసనసభ్యులు అరికపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాం నగర్ ఏ బ్లాక్ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని, అదే విధంగా శ్రీ రాం నగర్ కాలనీ లో ప్రధాన రహదారి నుండి కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వరకు రోడ్డు వేయాలని కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు ను వేయాలని,మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని,విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని పీఏసి చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే శ్రీరాం నగర్ కాలనీ లో పర్యటిస్తానని,శ్రీ రాం నగర్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే ప్రభుత్వ ఆసుపత్రి వరకు సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని,కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు.మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని, తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలియచేసారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్ పాషా,శ్రీ రాం నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివకుమార్,విజయ్ కుమార్,వెంకట రమణ,రాజ్ కుమార్,నారాయణ,మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** రాజీవ్ గాంధీ నగర్, నల్లగుట్టలో వెలసియున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పూజ మహోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, ఏరువ శంకరయ్య, నాయకులు ఎత్తరి మారయ్య, వేణు యాదవ్, ఫిరోజ్, చిన్న చౌదరి, బ్రద్రి, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో అన్నదాన కార్యక్రమం.



**కూకట్ పల్లి, ఫిబ్రవరి12(వార్త ప్రభ)**కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో పౌర్ణమి సందర్భంగా నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో వెల్ఫేర్ అసోసియేషన్ క్యాషియర్ వీరేష్ యాదవ్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మాఘ పూర్ణిమ ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఏం.విఠల్, పరమేష్ గౌడ్,కసిమ్ యాదవ్,విఠల్,వీరేష్ యాదవ్, ప్రకాష్,రామచంద్ర,శ్రీహరి, పల్లుణ రావు,కాలనీ వాసులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ భావజాలంతో దేశం ఆర్థికంగా మనుగడ సాధిస్తుంది..

**స్వదేశీ మేళాతో ఉత్పత్తులు, వ్యాపారులకు, కళాకారులకు గుర్తింపు...**



**కరీంనగర్, ఫిబ్రవరి12(వార్త ప్రభ)** స్వదేశీ జాగరణ మంచ్ నిర్వహిస్తున్న స్వదేశీ మేళాతో స్థానిక కళాకారులు , ఉత్పత్తులు , వ్యాపారులను అమితంగా ప్రోత్సహించడంఅభి నందనీయమని , స్వదేశీ భావజాలం కలిగి ఉండి స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆర్థిక ప్రయోజనమే కాకుండా, కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం మొత్తం స్వయం సమృద్ధిని సాధిస్తుందని స్వాలంబి భారత్ అభియాన్ ప్రాంత కో కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, స్వదేశీ జాగరణ మంచ్ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి జగదీష్ జి , రాష్ట్రీయ స్వయంసేక్ సంఘ్ తెలంగాణ పూర్వ సంఘ్ చాలాక్ బుర్రా దక్షిణామూర్తి అన్నారు. బుధవారం స్వదేశీ మేళా ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారూ మాట్లాడుతూ ముఖ్యంగా స్వదేశీ అనేది మన స్వయం సమృద్ధి తో పాటు దేశ ఆత్మ నిర్భరతను అన్ని రంగాల్లో సహకారం చేసే అద్భుత తారక మంత్రమన్నారు. ముఖ్యంగా స్వదేశీ వస్తువుల తయారీ దిగుమతి చేసుకున్న వస్తువులపై ఆధారపడటాన్ని అధిగమించడంలో సహాయపడుతుందని , ప్రజలు స్వదేశీ వస్తువులు, ఉత్పత్తులను ఉపయోగించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రధానంగా స్వదేశీ వస్తువుల తయారీదారుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. విద్యా తో పాటుగా ఉద్యోగం, వ్యాపారం లల్లో రాణించలని, ఉద్యోగం ఇచ్చే స్థాయి కి ఎదగాలని ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సూపరిండెంట్ సుంకర శ్రీనివాస్ , ఐ వి వై స్కూల్ చైర్మన్ పసువుల మహేష్ సూచించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై పై సూచనలు చేసి, విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దికోవడానికి పలు ఉదాహరణలు చెప్పారు. . ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు ముక్క హరీష్ బాబు, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్

# 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేత మాస్టర్ సాకేత్




**మల్కాజ్ గిరి : ఫిబ్రవరి12.(వార్తా ప్రభ ప్రతినిధి)**మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని నాలుగో తరగతి విద్యార్థి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సఫిల్‌గూడ డి ఏ వీ స్కూల్ లో చదువుతున్న సాకేత్, ప్రతిభావంతుడైన ఆర్టిస్టిక్ స్కేటర్‌గా 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ 2024–25లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ పోటీలు పొల్లాచిలో జరిగాయి. సాకేత్ తన 7–9 ఏళ్ల వయస్సు విభాగంలో గోల్డ్ మెడల్ (ఆర్టిస్టిక్ సోలో డాన్స్ స్కేటింగ్), సిల్వర్ మెడల్ (క్వార్టెట్ స్కేటింగ్), బ్రౌంజ్ మెడల్ (ఫిగర్ స్కేటింగ్) సాధించి రాష్ట్ర కీర్తిని పతాక స్థాయికి తీసుకెళ్లాడు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సాకేత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రుల సహకారం, గురువుల మార్గదర్శకత్వంతో మరింత మెరుగైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని మరింత వెలుగొందించాలనే ఆకాంక్షతో సాకేత్‌కు శుభాకాంక్షలు తెలిపారు

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రొహిబిటెడ్ సమస్య కొరకు వినతి పత్రం అందజేత



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురం వెంచర్ వారు 30సం గా అక్కడ 100 ఇండ్లను పైగా నిర్మించుకున్నారు ప్రస్తుతం అక్కడ నూతనంగా రిజిస్ట్రేషన్, పర్మిషన్ కొరకు వారు ప్రయత్నించగా వారి స్థలాలు ప్రొహిబిటెడ్ లో ఉన్నాయని స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. బుధవారం ఆయన రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రొహిబిటెడ్ సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన కె.యం. ప్రతాప్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 128 చింతల్ డివిజన్,131 కుత్బుల్లాపూర్ డివిజన్,132 జీడిమెట్ల డివిజన్, ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జూలూరి విజయకుమార్ గుప్తా, వారి కార్యవర్గ సభ్యులు బుధవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ని మర్యాదపూర్వ కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ నూతన కమిటీ వారికి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి, ప్రభు రాజు గుప్తా, కోశాధికారి ఇల్లందు కృష్ణ కుమార్ గుప్తా, ఉపాధ్యక్షులు గోపారపు శ్రీనివాస్, జూలూరి వీరేందర్ గుప్తా, నారాయణ ప్రసాద్ గుప్తా, అధ్యక్షులు గోపారపు మురళి గుప్తా, సలహాదారులు శివశంకర్ గుప్తా, సంయుక్త కార్యదర్శి సిద్ధిరాములు, సభ్యులు రాజయ్య భద్రయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## పవన్ ఆధ్యాత్మిక యాత్ర.... ఏపీ రాజకీయాల్లో చర్చ

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాలుగు రోజుల పాటు దక్షిణాది రాష్ట్రాలలో ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టారు. ఆయన మొదట కేరళలోని అగస్త్య ఆశ్రమాన్ని దర్శించుకోవడం ద్వారా ఈ యాత్రను మొదలుపెట్టారు. ఆయన కేరళలోని అనంత పద్మనాభ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుంటారు. అదే విధంగా తమిళనాడులో అనేక ఆలయాలను ఆయన సందర్శిస్తారు. పవన్ ఆధ్యాత్మిక యాత్ర ఇపుడు ఏపీ రాజకీయాల్లో అతి పెద్ద చర్చగా మారింది. ఆయన సనాతన ధర్మ పరిరక్షణ కోసం గతంలో వారహి సభ పెట్టారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇపుడు ఈ యాత్ర సందర్భంగా పవన్ ఏ రకమైన ప్రకటనలు ఇస్తారు అన్నది అందరిలోనూ ఆసక్తిని పెంచుతోంది. అదే సమయంలో పవన్ కూటమి ప్రభుత్వానికి దూరంగా ఉంటున్నారు అన్న ప్రచారం సాగుతోంది. ఆయన రిపబ్లిక్ డే వేళ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి విజయవాడలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే రోజు రాజ్ భవన్ లో గవర్నర్ ఇచ్చిన తేనీటి విందుకు హాజరు అయ్యారు. అక్కడ నుంచి పవన్ కనిపించలేదు. మరో వైపు చూస్తే ఆయన ఈ నెల 6న జరిగిన మంత్రివర్గ సమావేశానికి హాజరు కాలేదు. పవన్ తీవ్రమైన జ్వరంతో పాటు వెన్ను నొప్పితో బాధపడుతున్నారు అని ఉప ముఖ్యమంత్రి ఆఫీస్ అప్పట్లో ప్రకటించింది. ఇక తాజాగా మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రులు కార్యదర్శుల ఉన్నత స్థాయి సమావేశానికి గైర్ హాజరు కావడం పైన చర్చ సాగుతోంది.ఈ సమావేశంలోనే మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పవన్ అనారోగ్య సమస్యల మూలంగానే రాలేదని చెప్పారు. అయితే చంద్రబాబు అదే సమావేశంలో పవన్ తో తాము ఫోన్ లో మాట్లాడడానికి ప్రయత్నించానని ఆయన అందుబాటులోకి రాలేదని చెప్పడం విశేషం. అంటే చంద్రబాబు ఫోన్ చేసినా పవన్ లిఫ్ట్ చేయలేదా అన్నది చర్చగా ఉంది. బాబు అంతటి వారు ఈ విషయం బాహాటంగా చెప్పడంతో ఇది ఇపుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇక కూటమి ప్రభుత్వంలో విభేదాలు ఉన్నాయన్నది ఇంతవరకూ ప్రచారంగా ఉంటూ వచ్చింది. కానీ పవన్ వరసగా కూటమి ప్రభుత్వ సమావేశాలకు వెళ్ళకపోవడం అదే సమయంలో చంద్రబాబు తాను స్వయంగా పవన్ కి ఫోన్ చేసినా ఆయన నుంచి రెస్పాన్స్ రాలేదని చెప్పడంతో ఇది హాట్ పొలిటికల్ టాపిక్ అయింది. దీంతో అసలు చంద్రబాబు పవన్ ల మధ్యలో ఏమి జరుగుతోంది అన్న చర్చ అయితే సాగుతోంది. ఒకరు ముఖ్యమంత్రి మరొకరు ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. మరి ఈ ఇద్దరి మధ్యన ఏమైనా విభేదాలు ఉన్నాయా అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. ముఖ్యమంత్రి ఫోన్ చేయడానికి ప్రయత్నించినా దానికి స్పందించకపోవడం అంటే ఇటీవల సంభవించిన అనేక పరిణామాల పట్ల పవన్ కళ్యాణ్ ఆగ్రహంగా ఉన్నారని అంటున్నారు. ఆయన లేని సమయంలో చంద్రబాబు ర్యాంకులను మంత్రులకు ప్రకటించారు. అందులో పవన్ కి పదవ ర్యాంక్ ఇవ్వడం పట్ల చర్చ సాగుతోంది. అంతే కాదు పవన్ తో చర్చించకుండానే అనేక కీలక నిర్ణయాలు కూటమి ప్రభుత్వంతో తీసుకుంటున్నారు అన్నది కూడా జనసేనలో ఆగ్రహంగా ఉందని ప్రచారం సాగుతోంది. ఇక ఆ మధ్యన ఉప ముఖ్యమంత్రి లోకేష్ కి ఇవ్వాలన్న డిమాండ్ కాస్తా మరింతగా ముందుకు వెళ్ళి లోకేష్ సీఎం అని ఒక మంత్రి వ్యాఖ్యానించడం వంటివి కూడా జనసేనలో ఆగ్రహం పెరగడానికి కారణం అయ్యాయని అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు వెనక కీలకమైన పాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ కి సరైన గౌరవం లేదన్న ఆవేదన ఆగ్రహం జనసేనలో ఉందని అంటున్నారు. ఇదిలా ఉంటే అనారోగ్యంతో కీలక సమావేశాలకు హాజరు కాలేదని ఒక వైపు ప్రచారం సాగుతూంటే మరో వైపు పవన్ కళ్యాణ్ ఆధ్యాత్మిక యాత్రలను మొదలుపెట్టడం కూడా కొత్త చర్చకు ఆస్కారం కల్పిస్తోంది. బీజేపీ ఈ విధంగా దక్షిణాదిన సనాతన ధ్రమం పేరిట మరింత ఫోకస్ కావడానికి పవన్ తో ఇలా చేయిస్తోంది అన్నది ప్రచారంలో ఉంది. ఇదిలా ఉంటే చంద్రబాబు పవన్ ల మధ్య ఏదో ఉంది అన్న ప్రచారాన్ని వైసీపీ బాగా వాడుకుంటోంది. ఆ పార్టీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ మీద విమర్శలు చేశారు. నిన్నటికి నిన్న అనారోగ్యం సమస్యలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్ కాల్ కి రెస్పాండ్ కాని పవన్ కళ్యాణ్ ఈ రోజు తీర్థ యాత్రలకు వెళ్ళడం కూటమి ప్రభుత్వానికి ఆనందం కలిగిస్తోంది అని ఆయన సెటైర్లు వేశారు. బడ్జెట్ కి ముందు నిర్వహించిన కీలక సమావేశానికి పవన్ దుమ్మా కొట్టారని ఘాటు విమర్శలు చేశారు. మొత్తానికి పవన్ చాలా రోజుల తరువాత సనాతన వాదిగా మారి కాషాయ వస్త్రాలతో తీర్థ యాత్రలతో బిజీగా ఉంటే ఆయన ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉండడంతో కూటమిలో చర్చ సాగుతోంది. వైసీపీ విమర్శలతో అది రాజకీయ రచ్చకు దారి తీస్తోంది.

## పామూరు దారపనేని క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఇరిగినేని కి నివాళులు అర్పించిన దారపనేని



**కనిగిరి ఫిబ్రవరి 12 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ క్యాంప్ ఆఫీసులో బుధవారం కీర్తిశేషులు కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు 8వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి ఇరిగినేని అని, రాజకీయాలలో మచ్చలేని నాయకుడిగా, మకుటం లేని మహారాజుగా పేరు ప్రఖ్యాతులుగాంచిన ఇరిగినేని జీవితం ఈనాటి రాజకీయ నాయకులకు ఆదర్శం అన్నారు. పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, టిఎన్ఎస్ వి జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు బాబు, నుచ్చు పొద ఫిషర్మెంట్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, పామూరు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఖాదర్ మొహిద్దీన్, దారపనేని నరసింహనాయుడు, మానం వెంగళరావు, నూతంగి నారాయణ, జాజం హరికృష్ణ నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ప్రతినెలా 12 తేదీనఅన్నసమారాధన చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు

### పేదల ఆకలి తీర్చడమే దివంగత కళ్ళే లలిత ట్రస్ట్ ఉద్దేశం.... ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు.



విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి12.(వార్తా ప్రభ ప్రతినిధి)పేదల ఆకలి తీర్చడమే కళ్ళే లలిత ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమనికళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతామహాలక్ష్మి,ముప్పూరి హరీష్ పాల్గొని దివంగత కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ దివంగత కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 37నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదలకు పట్టెడు అన్నం పెట్టాలని చెప్పిన మాటలను నేటికి నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు విస్తరిస్తానమని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ కళ్ళే సీతా మహాలక్ష్మి,ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## (మాఘ)పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమం..







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 : (వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ అత్యంత వైభవంగా జరిగింది.ఇలా చేయడం వలన భక్తులు కోరిన కోరికలు తీరుతాయని ప్రతీతి. పైగా పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ చేయడం మరింత శ్రేష్టమని వేద పండితుల అభిప్రాయం.బుధవారం మాఘ పౌర్ణమి సందర్భంగా ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద గల శ్రీ కామదేను అమ్మవారి దేవస్థానం నుండి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఆలయ వైదిక సిబ్బంది వారి ఆధ్వర్యంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎం. రత్నరాజు , ఈఈ కే వి ఎస్ కోటేశ్వర రావు పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమం ను ప్రారంభించారు. వివిధ రకాల కళాకృతులు, నాట్యములు, మంగళ వాయిద్యముల, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వేడుకలా సాగింది. భక్తులు విశేషముగా ఈ కార్యక్రమంలో భక్తులు విశేషముగా పాల్గొని, అమ్మవారిని స్వామివారిని దర్శించుకొన్నారు.కాగా అమ్మవారి ఉత్సవ మూర్తికి పురవీధుల్లో భక్తులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. హారతులతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ , ప్రధానార్చకులు, వేదపండితులు మరియు వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో ఆలపాటి గెలుపు ఖాయం

● విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ● ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఎన్డీయే కూటమి నేతల ఆత్మీయ సమావేశం





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లా ఎన్డీయే కూటమి బలపరిచిన ఉమ్మడి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు ఖాయమని, ఎన్టీఆర్ జిల్లాలో భారీ మెజార్టీ వస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల ఎన్డీయే కూటమి బలపరిచిన ఉమ్మడి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీలోని ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్ లో బుధవారం ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఎన్డీయే కూటమి నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు నమోదు చేయించుకున్న గ్రాడ్యుయేటర్ల ఓటర్ల మ్యాపింగ్ కార్యక్రమం చురుగ్గా సాగుతుందన్నారు. ఎన్డీయే కూటమి నేతలు ప్రతి 30 మంది ఓట ర్లకు ఒక పరిశీలకుడిని నియమించి మ్యాపింగ్ చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యతా ఓటును ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసేలా క్షేత్రస్థాయిలో కూడా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టభద్రులను కచ్చితంగా పోలింగ్ బూత్ కి తీసుకువచ్చి ఓటు వేయించే విధంగా కూటమి నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. ఆలపాటి రాజా వంటి మేధావులు శాసనమండలిలో ఉండాలన్నారు. ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు ఈ ఎన్నికలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ గ్రాడ్యుయేట్స్ ఓటర్లను చైతన్య చేస్తున్నారని చెప్పారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు , బోండా ఉమామహేశ్వరరావు ,తంగిరాల సౌమ్య, వసంత వెంకట కృష్ణ ప్రసాద్, కోలికపూడి శ్రీనివాసరావు , శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య , ఎమ్మెల్సీ అశోక్ బాబు , బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డురి శ్రీరామ్, జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను , ఏపీ స్టేట్ మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, ఎపి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు కనపర్తి శ్రీనివాసరావు, ఎమ్.ఎస్. బేగ్ లతో పాటు ఎన్టీఆర్ జిల్లా కృష్ణాజిల్లా ఎన్. డి. యే కూటమి నేతలు, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు అబ్జర్వర్లు పాల్గొన్నారు.

## ఏ.ఎన్.యు సైకాలజీ బోర్డు మెంబర్ గా ప్రసాద్ బాబు నియామకం



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సైకాలజీ పీజీ కోర్సుల బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్ గా ప్రముఖ మనస్తత్వ శాస్త్రవేత్త, ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి ప్రసాద్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కె. గంగాధరరావు ఉత్తర్వులు జారీ చేశారు. సైకాలజీ బోర్డు మెంబర్ గా ప్రసాద్ బాబు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. సైకాలజీ పీజీ కోర్సులకు సంబంధించిన సిలబస్ రూపకల్పన, పరీక్షల నిర్వహణ, ఇతర విధి విధానాలు, యూనివర్సిటీలో సైకాలజీ విభాగాన్ని పటిష్ట పరచటం, సదస్సుల నిర్వహణ మొదలైన అంశాలు బి ఓ ఎస్ సూచనలకు అనుగుణంగా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. సైకాలజీ విభాగంలో ప్రసాద్ బాబుకు ఉన్న విశేష అనుభవాన్ని పురస్కరించుకొని ఆయనను ఈ పదవిలో నియమించినట్లు పేర్కొన్నారు. మనోవికాస మార్గదర్శకత్వం, మనస్తత్వ విశ్లేషణ రంగాలలో ప్రముఖుడుగా పేరుపొందిన ప్రసాద్ బాబు సైకాలజీ పై 60 కి పైగా పుస్తకాలు రచించారు. ఉమ్మడి తెలుగు అకాడమీకి 25 కు పైగా పుస్తకాలు సైకాలజీ గురించిన వివిధ అంశాలపై రచించారు. తెలుగు అకాడమీ ప్రచురించిన డీఎస్సీ, టెట్ తదితర పోటీ పరీక్షలకు ఆయన రాసిన పుస్తకాలు అత్యంత ప్రాచుర్యం పొందాయి. ఇగ్నో, బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తదితర అనేక విశ్వవిద్యాలయాలకు ప్రసాద్ బాబు పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్ రచించారు. అనేక పాఠశాలల్లో, కళాశాలలో విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి పై, కెరీర్ గైడెన్స్ పై సదస్సులు నిర్వహించారు. మానసిక సమస్యలు- పరిష్కారాలు, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై ఆకాశవాణి, దూరదర్శన్ లలో అనేక ప్రసంగాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ ప్రచురిస్తున్న కామన్ కోర్ బీఈడీ పాఠ్యపుస్తకాలకు సంపాదక మండలి సభ్యుడుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రసాద్ బాబు నియామకం పట్ల పలువురు సైకాలజిస్టులు, విద్యావేత్తలు తమ హర్షం ప్రకటించారు.

## ధర్మ నిధి సేకరణకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలి

### పొన్నపల్లి సత్యన్నారాయణ పిలుపు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మ నిధి సేకరణకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని సమరసతసేవా ఫౌం డేషన్ జిల్లా దేవాలయాల ప్రము ఖ్పొన్నపల్లి సత్యన్నారాయణ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలకేంద్రంలో మంగళవారం సమరసత సేవాఫౌ ండేషన్ ఆధ్వర్యంలో ధర్మ నిధి సేకరణకార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా బ్రాహ్మణ సేవాసమాఖ్య అధ్యక్షుడు రావూరి ఆంజనేయులు తమవంతు గా ముందుగా రూ.1512 ధర్మరక్ష పొన్నపల్లి సత్యన్నారాయణకు అందజేశారు. సందర్భంగా సత్యన్నారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకోసం సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా నలుమూలల ప్రచారం చేస్తుందన్నారు. ధర్మ నిధి సేకరణ ప్రతిఒక్కరూ పవిత్రమైన తమ బాధ్యతగా భావించాలని,అలాంటి భావంతో ముందగు వేస్తే ధర్మ నిధి సేకరణ లక్ష్యం నెరవేరుతుందని సత్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో రేపల్లె సబ్ డివిజన్, ధర్మ ప్రచారక్చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక బృందాల ప్రొఫైలింగ్ ను 15 కల్లా పూర్తి చేయండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఫిబ్రవరి 15 కల్లా స్వయం సహాయక బృందాల ప్రొఫైలింగ్ ను పూర్తిచేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం పెజ్జోనిపేట, పూర్ణానంద పేట, హార్ట్ పేట, పప్పుల మిల్ ప్రాంతంలో గల సచివాలయాలను సందర్శించి ఆర్.పి లు చేస్తున్న ఆన్లైన్ ఎస్. హెచ్. జి ప్రొఫైలింగ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వయం సహాయక బృందాల సభ్యుల వివరాలను ఆన్లైన్ చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, ఫిబ్రవరి 15 కల్లా వారి పరిధిలో ఉన్న అన్ని బృందాల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. పెజ్జోనిపేట నివసిస్తున్న మురళీకృష్ణ నివాసంలో సూర్య ఘర్ లో భాగంగా ఇన్స్టాల్ చేసిన సోలార్ ప్యానల్స్ ను పరిశీలించారు. పెజ్జోనిపేట నివసిస్తున్న మురళీకృష్ణ నివాసంలో సూర్య ఘర్ లో భాగంగా ఇన్స్టాల్ చేసిన సోలార్ ప్యానల్స్ ను పరిశీలించారు. కిచెన్ లో పరిశుభ్రత, ఆహారంలో నాణ్యత, వసతుల్లో పరిపూర్ణత పరిశీలించారు. ఈ పర్యటనలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి ) పి. వెంకటనారాయణ, యు సి డి సిబ్బంది పాల్గొన్నారు.

## గుళ్లపల్లి గ్రామ దేవత నూకాలమ్మ ఆలయంలో సామూహిక హారతులు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గ పరిధిలోనిచెరుకుపల్లి మండలం గుళ్ళ పల్లి గ్రామంలో వేంచేసియున్న గ్రామదేవత నూకాలమ్మ తల్లి ఆలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం సమరసతాసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సామూహిక హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాలయ ప్రముఖ,సర్వమత సంస్కర్త పొన్నపల్లి సత్యనారాయణ, రేపల్లె సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, పడమట వెంకటేశ్వరరావు, ఉల్లంగుంట సాంబశివరావు, ఉల్లంగుంట శివరామకృష్ణ, గుర్రం వెంకటేశ్వరరావు, దొంతి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మందపాకల గురులక్ష్మి మోర్ల వరలక్ష్మి, కాటూరు మాణిక్యం, మహిళా మతల్లులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడి రిసెప్షన్ వేడుకలో ఎమ్మెల్యే కామినేని.



**కైకలూరు ఫిబ్రవరి 12 (వార్తా ప్రభ)** ఈరోజు నిడదవోలులో మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనవడి రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించిన కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్,ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ,నిడదవోలు మాజీ శాసనసభ్యులు గురుగుబెల్లి శేషారావు, కైకలూరు మాజీ శాసనసభ్యులు కనుమూరి బాపిరాజు మరియు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ జలకన్య ఎక్స్పో 2025 లో అగ్నిప్రమాదం

**సుమారు 15 లక్షల ఆస్తి బుగ్గిపాలు**
**పట్టపగలు అగ్నిప్రమాదం వల్ల ప్రాణనష్టం లేదు..ఊపిరి పీల్చికొన్న అధికారులు**







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిన్నమొన్నటి వరకూ పిల్లలను,పెద్దలని మరో ప్రపంచంలో విహరించే అనుభూతుల పంచిన సితార సెంటర్ లేబర్ కాలనీ గ్రౌండ్లో కాశ్మీర్ జలకన్య ఎక్స్పో 2025 ఎగ్జిబిషన్ బుధవారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో సగం వరకూ బుగ్గిపాలు అయ్యింది. ఇక్కడ చెప్పుకోదగిన అంశం ఏమిటంటే పట్టపగలు ఈ ప్రమాదం జరగడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. దాంతో అన్ని విభాగాల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం ఉదయం ఎగ్జిబిషన్ తూర్పు ముఖంగా ఉన్న షాపుల సమూహంలో అగ్నిప్రమాదం జరిగింది. ఐతే కొందరు గ్యాస్ సిలిండర్ లీకని మరికొందరు జనరేటర్ వద్ద మంటలు చెలరేగాయని చెబుతున్నారేగాని ఎవ్వరూ అధికారికంగా ప్రకటించలేదు.ఐతే సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పదించడంతో చాలా వరకూ నష్టాన్ని నియంత్రణ చేశారు. మంటలు చెలరేగగానే గాలులు తోడవ్వడంతో షెడ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఐదు ఫైర్ ఇంజన్లు గంటపాటు పనిచేయడంతో మంటల్ని పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఆస్తి నష్టంపై ఇంకా ఓ అవగాహనకు రాలేదు. బుధవారం రాత్రి పోలీసులకు రాతపూర్వకంగా పిర్యాదు చేయనున్నారు.

**పోలీసులు చొరవ తో వన్య ప్రాణుల ప్రాణాలు దక్కాయి** అగ్నిప్రమాదం సంభవించిన ప్రాంతంలో వన్య ప్రాణుల ఎగ్జిబిషన్ ఉంది.దాంట్లో రకరకాల చిన్నా పెద్దా సైజుల్లో రామ చిలుకలు, విభిన్న రకాల కోళ్లు, గిన్నెకోళ్లు, నిప్పుకోడి, ఉడుము, ఇలా ఎన్నో రకాల వన్యప్రాణులను ఈ ఎగ్జిబిషన్ లో ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేశారు. ప్రమాద తీవ్రతను గ్రహించిన వెస్ట్ జోన్ ఏ సి పి దుర్గారావు, భావానిపురం సి ఐ ఉమామహేశ్వరరావు చొరవతో వాటన్నింటినీ రక్షిత ప్రాంతాల్లోకి తరలించారు. కొన్ని పక్షులను పంజరంలో నుండి బయటకు వదిలేశారు. కాగా పోలీసులు, ఫైర్ సిబ్బంది చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ హాస్టల్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**



**కనిగిరి ఫిబ్రవరి 12 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం కనిగిరి మండలం కంచర్లవారిపల్లె హై స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న ఎస్సీ హాస్టల్ నిర్మాణ పనులను బుధవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి అధికారులు కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఈ హాస్టల్ నిర్మాణం ద్వారా ఎస్సీ విద్యార్థులకు మరింత అనుకూలంగా వసతి సౌకర్యాలు లభించనుండటంతో ప్రాంగణ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి అధికారులకు ఆదేశించారు. పనుల్లో నాణ్యత ఉండాలని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమరావతి రాజధానిలో ప్రాంతంలో స్పోర్ట్స్ సిటీకి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), శాప్ చైర్మన్ రవినాయుడు తో కలిసి బుధవారం ఉండవల్లిలోని వారి నివాసంలో కలిశారు. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) నేతృత్వంలో పాపుల్యాస్ గ్లోబల్ ఆర్కిటెక్స్ ప్రతినిధి సిద్ధార్థ్, ఎన్.వి.ఆర్కిటెక్స్ ప్రతినిధి వెంకట్ , ఐబిఎస్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ కన్సల్టేషన్స్ కంపెనీ ఎండి వడ్లమూడి హర్ష సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లను కలిశారు.

## అగ్ని ప్రమాదానికి గురైన ఎగ్జిబిషన్ పరిశీలన

**త్వరిత చర్యలతో అగ్ని ప్రమాదాన్ని అదుపులోకి తెచ్చిన అధికారులు**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం మధ్యాహ్నం విద్యాధరపురం, సితార సెంటర్లో జరిగిన కాశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్ అగ్ని ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో శీఘ్రంగా చర్యలు తీసుకున్నారని, మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ ఇంజిన్ ఉపయోగించి, శీఘ్రమైన చర్యలు చేపట్టి పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారని అన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు.

**అనుమతులు గడువు దాటినా.అనధికారకంగా ఎగ్జిబిషన్ా కొనసాగింపు**

జరిగిన ప్రమాదానికి బాధ్యత ఎవ్వరు వహిస్తారు అదే రాత్రుల్లో జరిగితే ఊహకే అందని భయానక పరిస్థితేగా వాస్తవానికి ఈ ఎగ్జిబిషన్ జనవరి 31 వరకే అనుమతి ఉంది. అంటే 11 రోజుల పాటుగా అనధికారికంగా ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నా...క్షేత్ర స్థాయిలో మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ఏం ఆశించి ఇలా కాలయాపన చేశారో వారికే తెలియాలి. ఏ ఏ శాఖల అధికారులు ఎన్నిరకాల అనుమతులు మంజూరు చేయాలో .....ఈ సంఘటన జరిగిన దరిమిలా అన్ని శాఖల అధికారుల గుండెల్లో రైళ్లు పరిగేడుతున్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న మున్సిపల్ కమిషనర్ మాత్రం ఎలాంటి మొఖమాటం లేకుండా సంబంధిత అధికారులపై కమిషనర్ చర్యలు తీసుకున్నారు. ఎస్టేట్ ఆఫీసర్, రిజినల్ ఫైర్ ఆఫీసర్కు షోకాజ్ నోటీసులు జారీ చేసారు, అలాగే జోనల్ కమిషనర్పై చార్జెస్ ఫ్రేమ్ చేసారు. ఇంకా ఎవరెవరు ఈ ప్రమాదం సంఘటన కు భాద్యులు కానున్నారో ముందు ముందు తేలనుంది.



**కాశ్మీర్ జలకన్య ఎక్స్పో 2025 అగ్నిప్రమాదం సంఘటన స్థలానికి పరుగులు తీసిన**

## వెస్ట్ ఎమ్మార్వో, సిబ్బంది



**విజయవాడ పశ్చిమఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర చరిత్రలోనే ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన కాశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్ అగ్నిప్రమాదం వల్ల అన్ని విభాగాల అధికారులు సంఘటన స్థలానికి పరుగులు తీశారు. ముక్యంగా ఈ అగ్నిప్రమాదం గూర్చి సమాచారం అందుకున్న విజయవాడ వెస్ట్ ఎమ్మార్వో ఇంతియాజ్ పాషా తన సిబ్బందితో హుటాహుటిన అగ్నిప్రమాదం సంభవించిన చోటుకి చేరుకొన్నారు. జరిగిన ప్రమాదాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అగ్నికి ఆహుతి అవుతున్న ఎగ్జిబిషన్ స్థితిగతులు సిబ్బంది తో పర్యవేక్షణ చేశారు. ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక స్థితిగతులు జిల్లా కలెక్టర్ కి స్వయంగా సత్వర నివేదికను పంపారు. ఈ పర్యటన లో ఇంతియాజ్ పాషా తో పాటుగా ఆర్డీవో కే చైతన్య, ఇంచార్జి ఆర్ ఐ జి చిరి వెన్నెల, పీ ఆర్ ఓ కే ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కైకలూరు ఫిబ్రవరి 12 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కైకలూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, తోకల ఏసేపు కుటుంబ ఆహ్వానం మేరకు కైకలూరు, దానగుడెం క్రీస్తు మహిమ ప్రార్థనా మందిరం లో జరిగిన వివాహ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొని నూతన వధూవరులు అఖిల్ బాబు - అరుణ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాము,పంజా రామారావు,తోట మహేష్ ,బిరుదుగడ్డ బుజ్జమ్మ,కన్నా రమేష్,బిరుదుగడ్డ లాజరు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సామాజిక బాధ్యత నేర్పాలి

**ఇబ్రహీంపట్నం ఎస్సై ఫణీంద్ర రవీంద్రభారతి పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు కాన్వకేషన్ డే**






**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 12(వార్తా ప్రభ ప్రతినిధి):-**కొండపల్లి రవీంద్రభారతి పాఠశాలలో యూకేజీ విద్యార్థుల కాన్వకేషన్ డే మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎస్సై ఫణీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు సామాజిక బాధ్యత నేర్పించాలని అన్నారు.పిల్లలకు చదువుతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.అనంతరం ఎల్ కేజీ నుండి 1 తరగతి కి వచ్చే విద్యార్థులకు కాన్వేషన్ కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్ అందజేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడాలి నాగమల్లేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలిగితే చేసేందుకు రవీంద్ర భారతి పాఠశాల ఎప్పుడూ ముందు వరసలో ఉంటుందని,అకాడమిక్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో అకాడమీక్ ఆఫీసర్లు పసుపులేటి చైతన్య, కాడుకొండ శ్రీలత, క్యాంపస్ ఇంచార్జ్ భూషణం,ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజమే లక్ష్యం



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్ప్, యస్ పి వై ఎమ్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో మాదక ద్రవ్యాల వినియోగానికి చెక్ పెట్టేందుకు నిర్వహించిన "నవచేతన" కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. కే బీఎన్ కళాశాలలో ప్రారంభమైన అవగాహన కార్యక్రమం లో రెండో రోజు కూడా పశ్చిమ లోని వివిధ కళాశాలల, పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రముఖ ట్రైనర్లు గ్యారీ రైడ్,బీలాల్ అహ్మద్, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ ల మోటివేషన్ తో అధ్యాపకులు, ఉపాధ్యాయులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వటం సంతోషకరమన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాలు వినియోగం అధికంగా ఉందని ఇది ఒక సామాజిక సమస్యగా పరిగణిస్తుందన్నారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేసి ఉపాధ్యాయుల్లో, తల్లిదండ్రులలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారా మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించవచ్చు అన్నారు. సుజనా ఫౌండేషన్ ఆపరేషన్స్ హెడ్ వీరమాచనేని కిరణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గాన్ని మాదకద్రవ్యరహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం ద్వారా మాదకద్రవ్యాల వినియోగాల వలన కలిగే నష్టాలను విద్యార్థి దశ నుంచి వివరించి చెడు వ్యసనాలను దూరం చేయొచ్చన్నారు.ఈ సెమినార్ లో క్రిస్ప్ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది మనీషా, నేహా, సుజనా ఫౌండేషన్ సిబ్బంది హరీష్, చింతాసృజన్, మంతెన తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నమయ్య స్వామి కళ్యాణోత్సవం



**యాడికి: ఫిబ్రవరి 12 (వార్తా ప్రభ)**యాడికి మండలం రెడ్డి గుడిసెల గ్రామ సమీపంలో కొండ గుట్టల్లో వెలిసి ఉన్న పురాతన చెన్నమయ్య ఆలయ ంలో బుధవారం చెన్నమయ్య స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శ్రీదేవి, భూదేవి సమేత చెన్నమయ్య స్వామి కళ్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదానం ఏర్పాటు చేశారు.

## జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

**16న జనసేన విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలి**
**- జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను**





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 (వార్తా ప్రభ ప్రతినిధి):-** రాష్ట్రంలో, ఎన్టీఆర్ జిల్లాలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను అన్నారు. కొండపల్లి పట్టణ జనసేన పార్టీ కార్యాలయంలో మైలవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించనున్న జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి మైలవరం నియోజకవర్గం నుంచి జనసేన శ్రేణులు భారీగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొణిదెల నాగబాబు, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, ముఖ్య నాయకులు హాజరవుతారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జనసేన శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. అలాగే పార్టీ సభ్యత్వాల ద్వారా యువజన, మహిళ, కార్మిక విభాగాలను కూడా బలోపేతం చేస్తామన్నారు. పిఠాపురంలో జరిగే ప్లీనరీ తరువాత అనేక మార్పులు ఉంటాయని స్పష్టం చేశారు. అనంతరం ఉదయభానును జనసేన నేతలు ఘనంగా సత్కరించారు. సమావేశంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీకుమారి, మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, సెంట్రల్ ఆంధ్రా ప్రచార కమిటీ సభ్యుడు యర్రంశెట్టి నాని, రూరల్ మండల అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేస్ట్ ఇంజన్ ఆయిల్ తడిపిన పసుపు రంగు చీరలతో త్రీప్స్ పురుగుల నివారణ

**ఆదర్శ రైతు వీరమాచినేని కృష్ణ ప్రసాద్**



**విస్సన్నపేట ఫిబ్రవరి12. (వార్తా ప్రభ ప్రతినిధి)** మామిడి పూత పిందె దశలో త్రీప్స్ పురుగులు వలన పంట నాశనం అవుతుందని వేస్ట్ ఇంజిన్ ఆయిల్ తో వాటిని నివారించవచ్చని ఆదర్శ రైతు వీరమాచినేని కృష్ణ ప్రసాద్ తెలియజేశారు. వేస్ట్ ఇంజన్ ఆయిల్ లో పసుపు రంగు పాత చీరలను నానబెట్టి వాటిని చెట్ల మధ్య కట్టడం వలన పురుగుల బెడద నివారించవచ్చని చెప్పారు. మామిడి రైతులంతా ఈ విధానం అనుసరించి లబ్ధి పొందాలని హార్టికల్చర్ నరేంద్ర కుమార్, తిరువూరు నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షుడు డి సాంబశివరావు తదితరులు విజ్ఞప్తి చేశారు.

## నేడు కళ్యాణదుర్గానికి శైలజనాథ్ రాక

**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైసీపీ నేత డా. శైలజనాథ్ రేపు గురువారం కళ్యాణదుర్గంలో పర్యటించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకి సమన్వయకర్త తలారి రంగయ్యను కలిసి తాజా రాజకీయ పరిణామాలను చర్చిస్తారని వైసీపీ నేతలు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని తెలిపారు.

## నిజమే కదూ!!



సూర్యుడే నవ్వితే
లోకమంత కాంతులు
మహాత్ములు జన్మిస్తే
మహిలో సుఖశాంతులు
పున్నమి వచ్చేస్తే
పుడమంతా వెన్నెల
మధుమాసం వస్తే
గళమెత్తు కోకిల
సూర్యరశ్మి సోకితే
తనువుకెంతొ మంచిది
క్షమాగుణము చూపితే
సిరి కన్నా గొప్పది
వ్యసనాలు వీడితే
బాగుపడు జీవితము
చెట్లగా మారితే
పెకిలించుట కష్టము
అక్షరాలు నేర్పితే
అజ్ఞానం దూరము
పొత్తాలే చదివితే
వెలుగునోయ్! మస్తకము

**గద్వాల సోమన్న**
,9966414580

# ఆధ్యాత్మిక యాత్రలకు ఏ.పి. టూరిజం పెద్దపీట.

● కుంభమేళ యాత్ర కు ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ ప్రత్యేక బస్ సౌకర్యం. ● ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఏ. పి. టూరిజం అభివృద్ధి.




ఒంగోలు, ఫిబ్రవరి12.(వార్తా ప్రభ ప్రతినిధి)కుంభమేళ యాత్ర బస్ ప్రారంభించిన ఏ.పి. టూరిజం చైర్మన్ డా. నూకసాని బాలాజీ.ఆధ్యాత్మిక యాత్రలకు ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసిందని ఏపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ తెలిపారు.ఉత్తర్ ప్రదేశ్ ప్రయగరాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళ లో పాల్గొను యాత్రికుల సౌకర్యం కోసం ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ రెండు ఏ.సి బస్ లను ఏర్పాటు చేసిందని మొదటి బస్ నెల్లూరు నుండి ఒంగోలు విజయవాడ మీదగా రాజమండ్రి, విశాక పట్నం, ఒరిస్సా నుండి ఉత్తర్ ప్రదేశ్ లోని కాశీ,ప్రయగరాజ్,ఇతర తీర్థ యాత్ర దేవాలయాలకు భక్తుల కోసం వసతులు, ఆహారం సౌకర్యంతో మల్టీ యాక్సిల్ ఏ.సి బస్ ఈ రోజు ఒంగోలు నుండి టూరిజం కార్పొరేషన్ ట్రాన్స్పోర్ట్ జనరల్ మేనెజర్ శశిధర్ తో కలసి హొటల్ సరోవర్ వద్ద ప్రారంభించినట్లు డా. బాలాజీ తెలిపారు.ఈ సందర్భంగా డా బాలాజీ మీడియా తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలు ఆలయాలకు పర్యాటకులు, భక్తులు సందర్శించే విధంగా నూతన టూరిజం ప్యాకేజీలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు అలాగే తిరుపతి నుండి అరుణాచలం, తిరుపతి నుండి బెంగుళూరు, మైసూర్,ఊటి, తిరుపతి నుండీ చెన్నై ఊటి, విశాఖపట్నం నుండి లంబసింగి, అరకు అన్నవరం సింహాచలం, శ్రీ శైలం, విజయవాడ మొదలగు ప్రాంతాలకు టూరిజం శాఖ తరపున బస్సులు, వసతి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ బాలాజీ తెలిపారు భారత దేశంలోనే ఆంధ్రప్రదేశ్ టూరిజం ఒక రోల్ మోడల్ గా ఉండే విధంగా టూరిజం కార్పొరేషన్ ని అభివృద్ధి చేస్తున్నట్టుగా డాక్టర్ బాలాజీ తెలిపారు టూరిజం శాఖ కందులు దుర్గేష్ గారి సలహాలు సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ అనేక కొత్త టూర్ ప్యాకేజీలు రానున్న వేసవి వేసవికాలంలో ఏర్పాటు చేసి పర్యాటకుల్ని ఆకర్షిస్తామని డాక్టర్ బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ ట్రాన్స్పోర్ట్ జనరల్ మేనెజర్ శశిధర్, ఏపీ టూరిజం డివిజనల్ మేనెజర్ శ్రీనివాసరావు, ఏపీ టూరిజం సిఆర్ఎం టీవీఎస్ ప్రసాద్, ఏపీ టూరిజం పిఆర్ఓ వై రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఫిబ్రవరి 28, 2025 కల్లా ట్రేడ్ లైసెన్సులు చెల్లించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు




విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) 2025 -2026 సంవత్సరాలకు వ్యాపారస్తులందరికి ట్రేడ్ లైసెన్సు రెన్యువల్ చేసుకోవాల్సినదిగా, నోటీసులు ఇవ్వగా, వాటిని ఫిబ్రవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా నగరపాలక సంస్థకు సంబంధించిన వివిధ కౌంటర్ నందు లైసెన్సు రుసుమును కట్టించుకొనుచున్నారని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర బుధవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.డిమాండ్ నోటీసును సంబంధించిన సచివాలయాలలో రెన్యువల్ చేయించుకుని లైసెన్స్ కి చెల్లించవలెనని అన్నారు. మార్చి 1, 2025 నుండి మార్చి 31, 2025 లోపు చెల్లించిన వారు అపరాధ రుసుము కింద లైసెన్సు ఫీజు రుసుములో 25% అపరాధ రుసుముగా చెల్లించాలని, ఏప్రిల్ 1, 2025 నుండి చెల్లించేవారు లైసెన్సు ఫీజులో 50% అపరాధ రుసుమును చెల్లించాలని, కావున ఎటువంటి అపరాధ రుసుము లేకుండా 28 ఫిబ్రవరి 2025 లోపున లైసెన్స్ ఫీజు చెల్లించవలసినదిగా కమిషనర్ కోరారు.

# కనిగిరి నియోజకవర్గంలో ఇరిగినేని సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి ఫిబ్రవరి 12 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం లోని పామూరు మండలం మోపాడు, బోట్ల గూడూరు గ్రామాలలో బుధవారం కీర్తిశేషులు కనిగిరి మాజీ శాసనసభ్యులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు 8వ వర్ధంతిని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని పెద్దాయన తిరుపతి నాయుడుకు ఘనంగా నివాళులు అర్పించారు. కనిగిరి నియోజకవర్గ ప్రజాక్షేత్రంలో నిత్యం ప్రజలతో మమేకమవుతూ, ప్రజాసేవే లక్ష్యంగా కనిగిరి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఇరిగినేని అని పేర్కొన్నారు. టిడిపి సీనియర్ నాయకులు,ఇరిగినేని రవీంద్రబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, జనసేన జిల్లా కార్యదర్శి యలమందల రహీముల్లా, టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మోపాడు టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి, గుర్రం వెంకటేశ్వర్లు, దారపనేని సుబ్బారావు, యరసింగ్ రాయుడు , పామూరు టిడిపి నాయకులు, యారవ శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, షేక్ ఖాజా రహమతుల్లా, మెంటా నరసింహారావు, వాయినేని రాఘవ, ఆర్ఆర్ రఫీ, గోళ్ల వెంకటేశ్వర్లు,తదితర నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని పెద్దాయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

# సరోజినీ నాయుడు



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు,కవయిత్రి,భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా)అయిన సరోజినీ నాయుడు 1879 పిబ్రవరి 13 వ తేదీన డా.అఘోరనాథ్ చటోపాద్యాయ,తల్లి శ్రీమతి వరద సుందరి దేవి దంపతులకు హైదరాబాద్ లో జన్మించారు.ఈమె పదకొండు సంవత్సరాల వయసులోనే ఇంగ్లీషు భాషలో అనర్గళంగా మాట్లాడి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసేది.ఆ వయసులోనే ఇంగ్లీషులో రచనలు ఆరంభించింది.ఈమె పన్నెండవ ఏట మదరాసు విశ్వవిద్యాలయం నందు మెట్రిక్యులేషన్ పూర్తి చేయగలిగిందంటే ఆమె తెలివితేటలూ,విద్య యందు ఆమెకు గల భక్తి భావం మనం అర్థం చేసుకోవచ్చు.ఈమె 13వ సంవత్సరంలోనే 'ది లేడి ఆఫ్ ద లేక్' పేరున 1300 పంక్తుల కవితను ఆరు రోజుల్లో రాసింది.ఆమె మొదటి1905లొ కవిత్వం 'గోల్డెన్ త్రెషోల్డ్' ఇంగ్లీషులో కవిత్వం రాసింది.తద్వారా 'నైటింగేల్ ఆఫ్ ఇండియా'గా ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది.తర్వాత 'ది బర్డ్ ఆఫ్ టైం,'ది బ్రోకెన్ వింగ్','పాలంక్విన్ బేరర్స్' ఆమె కవితల్లో కొన్ని.కవికోకిల కవితలలో గేయాలు, గీతాలు,పద్యాలు ఉన్నాయి.ఆమె ప్రథమ కవితా సంకలనం 'గోల్డెన్ త్రెషోల్డ్'లో మూడు ప్రక్రియలూ ఉన్నాయి.ఈ సంకలనం రూపొందడానికి ఆర్థర్ సైమన్ ముఖ్య కారకులు.ఈమెకు ముత్యాల గోవిందరాజులు నాయుడుతో వివాహం జరిగింది.ఈమె తండ్రి మరణాంతరం రచించిన విషాదకవితలు 'కైసర్-ఇ-హింద్' బంగారు పతాకాన్ని సాధించిపెట్టాయి.ఈమె 1925 డిసెంబరులో కాన్పూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకి తొలి మహిళా అధ్యక్షురాలు మరియు స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు కూడా పనిచేశారు.దేశంలో పురుషులే కాక మహిళలు ఏ రంగంలోనూ తీసిపోరని నిరూపించిన మహిళలలో సరోజినీ నాయుడు ఒకరు.భారత దేశ మొదటి మహిళా గవర్నరుగా సరోజిని నాయుడు చరిత్రకెక్కారు.సరోజినీ నాయుడుగారి హైదరాబాదు నివాస గృహం.హైదరాబాదు నడి బొడ్డున, నాంపల్లి రైల్వే స్టేషనుకు సమీపంలో వున్న ఈ చారిత్రాత్మక బంగళాలో అఘోరనాథ్ చటోపాధ్యాయ ఉండేవారు.దీనిని సరోజినీ నాయుడి తదనంతరం వారి ప్రసిద్ధ కవితా సంకలనమైన 'గోల్డెన్ త్రెషోల్డ్' గా పేరు మార్చారు. సరోజినీనాయుడు దేశానికి చేసిన సేవలు దృష్టిలో ఉంచుకుని ఆమెకు ఉత్తర ప్రదేశ్ గవర్నర్ పదవి యిచ్చి సత్కరించడం జరిగినది. వృద్ధాప్యంలో,అనారోగ్యంతో ఉండి కూడా ఆమె ఉత్తరప్రదేశ్ కు చేసిన సేవ,కార్యదక్షత ఎన్నటికీ మరపురానివి.సరోజినీ నాయుడు జీవితమంతా మానవ సేవకు,దేశసేవకూ అంకితము చేసి, తన డబ్బైవ యేట 1949 మార్చి 2 వ తేదీన లక్నోలో ప్రశాంతంగా కన్ను మూశారు.

**కొల్లాబత్తుల సూర్య కుమార్.**

# నిరుద్యోగులకు ఉపాధి కల్పన కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులను గెలిపిద్దాం

### ప్రైవేట్ విద్యాసంస్థల అధినేతల సమావేశంలో గన్ని కృష్ణ, వాసంశెట్టి సత్యం పిలుపు



రామచంద్రపురం ఫిబ్రవరి12.(వార్తా ప్రభ ప్రతినిధి) నిరుద్యోగులకు ఉపాధి కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, గత వైసిపి పాలనలో విద్యారంగం గడ్డు పరిస్థితిని ఎదుర్కొందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ, కూటమి పార్టీ సీనియర్ నాయకులు,మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యంలు విమర్శించారు. రామచంద్రపురం లోని మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థల అధినేతలతో జరిగిన సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత గన్ని కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు అంతా కూటమి పాలనలో సువర్ణమయం కానుందని,స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. రాష్టాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు తన అపార అనుభవం ద్వారా విదేశీ పెట్టుబడులు రప్పించి నిరుద్యోగ నిర్మూలన కోసం కృషి చేస్తున్నారన్నారు. నిరుద్యోగుల సమస్యల పట్ల అవగాహన ఉన్న కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నమ్మకమైన నాయకుడిగా, పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్ర భవిష్యత్తు విద్యావంతుల చేతుల్లోనే ఉందని, కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు, సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య- మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్



చంద్రగిరి : ఫిబ్రవరి12.(వార్తా ప్రభ ప్రతినిధి) చంద్రగిరి మండలం నందు ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ సోమవారం నుండి ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి సి .విజయభాస్కర్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరునికి ఆధార్ కార్డు వల్లే ప్రతి రైతుకు 11 నెంబర్లతో యూనిక్ ఐడి కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పథకాలు పొందాలంటే భూ యజమానులు తప్పనిసరిగా ఈ రైతు సంఖ్య పొందాలని కావున ప్రతి రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి రైతుకు జారీ చేసే యూనిక్ ఐడి వలన రైతులు సీజన్లో పొందే సబ్సిడీ రుణాలు, పంటల బీమా వంటి పథకాలు అనుసంధానం చేయబడతాయని దీంతో పాటు పీఎం కిసాన్ ,అన్నదాత సుఖీభవ వంటి పథకాలు యూనిక్ ఐడీకి అనుబంధం చేస్తారని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా ఈ యూనిక్ ఐడి వలన కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా బ్యాంకు లింకేజీ కు సంబంధించిన ఆర్థిక సేవలు మరియు పంటలు కనీస మద్దతు ధర పొందే విధంగా రైతుకు సౌలభ్యం కలిగి ఉంటుందని అన్నారు. దేశంలో ఎక్కడనుండి అయినా ప్రభుత్వ పథకాలు వివరాలు తెలుసుకొని వెసులుబాటు కూడా ఉంటుందని ఆయన తెలియజేశారు. కావున చంద్రగిరి మండలంలోని ప్రతి రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని ఇందుకుగాను రైతులు సంబంధించిన రైతు సేవ కేంద్రాల్లో ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతుందని దీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. ఇప్పటివరకు మండలంలో 600 మంది రైతులు ఈ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారి సి .విజయభాస్కర్ విలేకరులకు తెలియజేశారు.

# శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి



ఆగిరిపల్లి, ఫిబ్రవరి 12,(వార్త ప్రభ )ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామం లో కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ దుగ్గిరాల బాలరావమ్మ తల్లి ఆలయం లో పాల పొంగళ్ళు, పూజలు అంగ రంగవైబవంగా నిర్వహించబడినవి.ఈ కార్యక్రమం లో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖామాత్యులు కొలుసు పార్థసారథి అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించినారు. అనంతరం మంత్రి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబి0చారు. ఈ అన్నదాన కార్యక్రమం లో భక్తులు వేలాది గా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో తోటపల్లి సర్పంచ్ ఆరేపల్లి %శ్రీ%శ్రీనివాసరావు,పల్లగాని గంగాధర్ (స్వామి ), ఆగిరిపల్లి సర్పంచ్ చౌటపల్లి విక్టర్ బాబు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్,

బెల్లంపల్లి ఫిబ్రవరి12.(వార్తా ప్రభ ప్రతినిధి) ఢిల్లీ లోని ఏఐసీసీ ఇందిరాభవన్ కొత్త ప్రధాన కార్యాలయంను బుధవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ అయన సతీమణి సందర్శించారు, ఈసందర్భంగా ఏఐసీసీ కార్యాలయంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ రాజ్యసభ సభ్యులు కెసి వేణుగోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు...

# హెల్మెట్ ధరించండి.. మీ ప్రాణాలను రక్షించుకోండి

### మీ కుటుంబాల్లో ఆనందాలు నింపండి



కాకినాడ ఫిబ్రవరి12.(వార్తా ప్రభ ప్రతినిధి) రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించే ఉద్దేశంతో ప్రాణాలను కాపాడటంలో రక్షణ కవచం లాంటి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని వాహనదారులకు కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ ఎస్డీపీవో,ఎఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో కాకినాడ ట్రాఫిక్ వన్ ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్,ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ కే సురేష్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ నడిపే వారికి సామాన్య ప్రజలకు హెల్మెట్ వాడకంపై ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాకినాడ టౌన్ హాల్ సెంటర్ వద్ద వాహనాలు నడుపుకుంటూ వెళ్లే వాహనాలను ఆపి వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరిస్తే,రోడ్డు ప్రమాదాలు జరిగినా చిన్న చిన్న గాయాలతో ప్రాణాలను రక్షించుకొనే పరిస్థితులు ఉంటాయన్నారు.మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించకపోవడం వలన జరిగే ప్రమాదాలను గురించి ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, అతి వేగంగా నడిపేవారు, మద్యం సేవించి నడిపే వారి వలన జరిగే ప్రమాదాల గురించి వారికి వివరించారు కార్లు నడిపేవారు సీట్ బెల్టు పెట్టుకోవాలని అతివేగం అనర్థదాయకమని మద్యం సేవించి వాహనం నడపరాదని, సెల్ ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు జరిమానాలు కూడా విధించడం జరుగుతుందని తెలియజేశారు.

# బుగ్గ దేవాలయం రోడ్డు పనులు ప్రారంభం

బెల్లంపల్లి ఫిబ్రవరి12.(వార్తా ప్రభ ప్రతినిధి)బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర దేవాలయంరోడ్డు పనులు బుధవారం ప్రారంబించారు..కన్నాలగ్రామంనుండి శ్రీబుగ్గరాజరాజేశ్వర దేవాలయం వరకు రోడ్డు పనులు సీఆర్ఆర్ నిధులు రూ 3 కోట్లరూపాయలతో గత సంవత్సరం అక్టోబర్ 3న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఈనెల 26న మహాశివరాత్రి జాతర నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు పడవద్దని రోడ్డు పనులను ప్రారంభించారు.బుగ్గ దేవాలయం కు వెళ్లే దారిలో రోడ్డులేక ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఫారెస్ట్ అధికారులు, రోడ్డు భవన నిర్మాణ శాఖల నుండి అనుమతులు తీసుకుని రోడ్డు పనులు ప్రారంభించడంపై భక్తులు, గ్రామస్తులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపులో సాంకేతిక సమస్యను పరిష్కరించాలి

● నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్ కు సాగునీటిని విడుదల చేయించాలి ● రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డా? నిమ్మల రామానాయుడుకు విజ్ఞప్తిచేసిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014-2019 లో సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు అన్ని రకాల అనుమతులు తీసుకుని ఆంధ్రప్రదేశ్ లోని 13 ఉమ్మడి జిల్లాల్లో నీరు-చెట్టు కార్యక్రమంలో 32,040 పనులను రు.2036 కోట్లుతో పనులు పూర్తి చేయటం జరిగింది. గత వై.సి.పి. ప్రభుత్వం 2019-2024 లో ఈ పనులకు బిల్లులు చెల్లించకుండా పెండింగ్ లో పెట్టగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నీరు-చెట్టు ఫిర్యాదుల విభాగం సమన్వయంతో పనులు చేసిన రైతులు, నీటి సంఘాల ప్రతినిధులు అప్పటి వై . సీ.పీ ప్రభుత్వంపై 9714 రిట్ పిటిషన్లు, 6625 కోర్టు ధిక్కార పిటిషన్లు వేయగా ఎన్.డి.ఎ. ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేనాటికి సి.ఎఫ్.ఎం.ఎస్. టోకెన్ పడిన వాటిలో రు.964 కోట్లు చెల్లించగా ఈ వార్షిక బడ్జెట్ లో రు.660 కోట్లు కేటాయించి ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఏర్పడిన తరువాత రు.340 కోట్లు చెల్లించగా ఇంకనూ రు.320 కోట్లు చెల్లించవలసి వుంది. ఈ చెల్లింపులకు ప్రస్తుతం సి.ఎఫ్.ఎం.ఎస్.లో సాంకేతిక సమస్య కారణంగా బిల్లులు అప్ లోడింగ్ సమస్యతో పెండింగ్ లో వుండగా ఈ విషయాన్ని బుధవారం సాయంత్రం విజయవాడ ఎం.జి. రోడ్డులోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడుని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు పామర్తి శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి రాజేష్, దేవినేని సత్యనారాయణ తదితరులు కలిసి పెండింగ్ లో ఉన్న నీరు-చెట్టు బకాయిలను రైతులకు చెల్లించటానికి చర్యలు తీసుకోవాలని పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. దీనిమీద మంత్రి స్పందిస్తూ ఈ సాంకేతిక సమస్యను పరిష్కరించి నీరు-చెట్టు పెండింగ్ బిల్లులు చెల్లించటానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అట్లాగే నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఆంధ్ర ప్రదేశ్ కు తెలంగాణ ప్రభుత్వం నుంచి 12 టి.ఎం.సి.లు విడుదల చేయాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు గత డిసెంబరులో ఉత్తర్వులు ఇచ్చినప్పటికి ఇప్పటివరకు 7 టి.ఎం.సి.లు మాత్రమే విడుదల చేసి 3వ జోన్ కు అరకొరగా 500, 600 క్యూసెక్కులు మాత్రమే ఇవ్వటంవలన 3వ జోన్ లో ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడు, గన్నవరం, తిరువూరు, మైలవరం, నందిగామ నియోజక వర్గాల్లో 2.36 లక్షల ఎకరాల్లో ఆయకట్టుదారులు సాగుచేసిన మిర్చి, పత్తి, పొగాకు, జొన్న, మొక్కజొన్న, మామిడి తదితర ఆరుతడి పంటలు ఎండిపోతున్నాయని ఈ పంటలను రక్షించటానికి వెంటనే చర్యలు తీసుకుని సాగర్ 3వ జోన్ కు సాగునీటిని విడుదల చేయించాలని మంత్రి డాక్టర్ నిమ్మలకు విజ్ఞప్తి చేయగా ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని సంబంధిత తెలంగాణ ఉన్నత అధికారులతో మాట్లాడి ఈ వారంలోనే 3వ జోన్ కు సాగర్ నీటిని విడుదల చేయించటానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఫార్మశీ కళాశాలలో ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు

● చైర్మన్‌గా కె.పరిమళ - సేవా రంగం నుండి సభ్యురాలిగా తాడిపర్తి లక్ష్మీ సుజాత..



**గుడివాడ,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** వి.వి. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కళాశాల, గుడ్లవల్లేరు లో ఉమెన్ గ్రీవియన్స్ రెడ్రసల్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎ. లక్ష్మణరావు తెలిపారు. చైర్‌పర్సన్‌గా అసోసియేట్ ప్రొఫెసర్ కె. పరిమళ, కన్వీనర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం. హారిక, మెంబర్ మరియు సెక్రటరీగా ల్యాబ్ టెక్నీషియన్ ఎం. అంజలి, మెంబర్లుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్‌కె రషీద్, సేవా రంగం నుండి జేసిరెట్ పూర్వపు చైర్పర్సన్ తాడిపర్తి లక్ష్మీసుజాత, విద్యార్ధినీ విభాగం నుండి మెంబర్లుగా మహమ్మద్ మైమున్నీసా, పి.కీర్తన, ఎ.సౌమ్య, కె.మైత్రి, సిహెచ్ పూర్ణిమ లు నియమితులైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ఉమెన్స్ గ్రీవెన్స్ రెడ్రసల్ కమిటీ విద్యార్థినులు, మహిళా సిబ్బంది సమస్యల పరిష్కారంకై, వారి పరిరక్షణ ధ్యేయంగా ఈ కమిటీని ఏర్పాటుచేసినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మణరావు పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన కమిటీని కళాశాల యాజమాన్య నిర్వాహకులు, అధ్యాపకులు అభినందించారు.

# డ్రాయింగ్ లో మెరిసిన అప్పనవీడు విద్యార్థులు



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** ఆల్ ఇండియా ప్రిన్స్ ఆర్ట్స్ కాంపిటీషన్, అమీర్ ఆర్ట్ అకాడమీ నెల్లూరు వారు నిర్వహించిన చిత్రకళ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన వీడు ఏడుగురు విద్యార్థులు 7 బంగారు పతకాలు సాధించారు. వీరిలో జి. జీవన్ సాకేత్ ఆరవ తరగతి, పి. జ్యోతిర్మయి ఏడవ తరగతి, డి. గేయశ్రీ దుర్గ ఎనిమిదవ తరగతి, ఆర్ కావ్య ఎనిమిదవ తరగతి,ఎల్. సౌజన్య తొమ్మిదవ తరగతి, బి. సాయివెంకటగణేష్ 9వ తరగతి, సిహెచ్ అక్షయ పదవ తరగతి పతకాలు సాధించారు. 47 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు లభించాయి. విద్యార్థులను, డ్రాయింగ్ మాస్టారు రవికాంత్ ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి పుష్పవతి , సహోపాధ్యాయులు అభినందించారు.మండల విద్యాశాఖ అధికారులు సబ్బితి నరసింహ మూర్తి, డివి రమణ విద్యార్థులను డ్రాయింగ్ మాస్టర్ను అభినందించారు.

# కోదండ రామస్వామి దేవాలయంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట కోదండ రామస్వామి దేవాలయంలో పలు అభివృద్ధి పనులకు ఆలయ అర్చక స్వామి లంకా ఖమల్ కుమార్ పర్యవేక్షణలో,యార్లగడ్డ వెంకటేశ్వరరావు దంపతులు,మున్నంగి శ్రీనివాసరావు దంపతులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు లక్షల రూపాయల అంచనా వ్యయంతో, దేవాలయం చుట్టూ ఫ్లోరింగ్ ముఖ మండపం మరమ్మత్తులు, దేవాలయానికి రంగులు వేయడం, ధ్వజస్తంభం మెరుగు పెట్టించడం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించినట్లు శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు లింగం పిచ్చేశ్వరరావు, ఆలూరిబాబు , కొల్లిపర రత్న మాణిక్యం , గ్రామ ప్రముఖులు పరుచూరి బుచ్చి రామయ్య , నర్రా విజయభాస్కర్ రావు , పొట్లూరి సీతారాం ప్రసాద్ , మున్నంగి శేషగిరిరావు , కొత్తపల్లి రామకృష్ణ ,కొల్లిపర వరలక్ష్మి , శ్రీ కొల్లిపర శ్రీనివాస్ , పరుచూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# చేతన ఫౌండేషన్ సంస్థ ద్వారా సమాజంలో మరిన్ని సేవలు

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** పట్టణంలోని నెహ్రూ నగర్ కమ్మ కళ్యాణ మండపంలో చేతన ఫౌండేషన్ వారు చేతి వృత్తిపై ఆధారపడి పని చేసే వారికి బాసటగా నిలిచారు. చిరు వ్యాపారాలు నిర్వహించుటకు 40 తోపుడు బళ్ళు, 10మంది మహిళలకు కుట్టు మిషన్లు 10 పిండి రుబ్బే గ్రైండర్స్ చేతన ఫౌండేషన్ ద్వారా చేత ఫౌండేషన్ అధ్యక్షుడు వెనిగండ్ల రవికుమార్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య హాజరయ్యారు. సౌమ్య చేతుల మీద అర్హులైన పేద చిరు వ్యాపారస్తులకు తోపుడు బళ్ళు కుట్టు మిషన్ గ్రైండర్ అందజేశారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ సంస్థ ద్వారా సమాజంలో మరిన్ని సేవలు నిర్వహించటానికి ముందడుగు వేస్తున్నారని తెలిపారు. చేతన ఫౌండేషన్ ద్వారా కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. చాలామంది ఉపాధి పొందుతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# మా ఉర్దూ పాఠశాలను తెలుగు మీడియంలో కలప వద్దు

● చినపాండ్రాక గ్రామస్తుల వినతి



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** పాండ్రాక ఉర్దూ పాఠశాలను తెలుగు మీడియం లో కలపవద్దని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు స్థానిక గ్రామస్తులు వినతి పత్రం అందించారు. దీనికి స్పందించిన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ చిన పాండ్రాక ఉర్దూ పాఠశాలను తెలుగు మీడియంలో కలపబోమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన పాండ్రాక గ్రామస్తులు అబ్దుల్ సాజిద్, హుస్సేన్ హాఫీజుల్లా, మొహమ్మద్ సద్దాం,మొహమ్మద్ ఇర్ఫాన్,మొహమ్మద్ సోహేల్,అబ్దుల్ వాజిద్, అబ్దుల్ వహాబ్ (మస్తాన్ జానీ) మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థిదశ నుండే ప్రయోగాలపై ఆసక్తి కలిగి ఉండాలి





**గుంటూరు,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల భౌతిక శాస్త్ర మరియు ఎలక్ట్రానిక్స్ డిగ్రీ విద్యార్థులు గుంటూరు పట్టణంలో పుల్లయ్య మునిసిపల్ హైస్కూల్ మరియు పట్టాభిపురం మునిసిపల్ హైస్కూల్ లో విద్యార్థులకు భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్స్ విభాగాలకు సంబంధించి "ల్యాబ్ ఆన్ వీల్స్ " కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు పి. పి టి ల ద్వారా మానవ జీవితం లో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఏ విదంగా ఉపయోగకరంగా ఉంటాయో అదేవిదంగా భౌతిక శాస్త్రం విలువలు, ఉపయోగాల గురించి వివరించారు. తరువాత సోలార్ సిస్టం గురించి, రాకెట్స్ ప్రయోగం గురించి,అంతరిక్షం లో గ్రహాల గురుంచి, నవ గ్రహాల పనితీరు అదే విదంగా ఎలక్ట్రానిక్స్ పరికరాలు ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ఉపయోగపడే ప్రయోగాత్మక కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె. వి. బ్రహ్మం విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.మురళీదర్, అధ్యాపకులు శ్రీమతి రేణుక, వేణు, బి. శ్రీనివాస రావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బయోమాస్ ప్లాంట్ రైతులకు ఎంతో ప్రయోజనం - ఎమ్మెల్యే రాము

● తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి.. బయోమాస్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**ఖమ్మం,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** బయోమాస్ ప్లాంట్లను విరివిగా ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా రైతులు మరియు రైతు ఉత్పత్తిదారులకు ప్రయోజనం చేకూరడంతో పాటుగా.. జీవనోపాధికి అవకాశాలు లభిస్తాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా తల్లాడలో నూతనంగా ఏర్పాటుచేసిన ఓగ్ని ఎస్కో ప్రైవేట్ లిమిటెడ్ బయోమాస్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి.. ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం పాల్గొన్నారు. ముందుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన ప్లాంట్ ప్రారంభించగా.. ఆధునిక యంత్రాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అంతర్జాతీయంగా కొనసాగుతున్న అనిశ్చితల వల్ల.. స్థానికంగా బయోమాస్ ప్లాంట్లను ఏర్పాటు చేసి గ్యాస్ ఉత్పత్తి చేయడం వల్ల అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. బయోమాస్ నుండి వచ్చే శక్తి.. ప్రపంచ శక్తి వ్యవస్థలో పెద్ద పాత్ర పోషిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా బయోమాస్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని.. ఔత్సాహికులు ముందుకు వచ్చి ఆంధ్రప్రదేశ్ లో అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఓగ్ని ఎస్కో ప్రైవేట్ లిమిటెడ్ బయోమాస్ నిర్వాహకులు వెనిగండ్ల మదన్ కిషోర్, పలువురు రాజకీయ ప్రముఖులు, రైతు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేడియం నిర్మాణంలో "పర్వతనేని" కృషి అభినందనీయం

● ఎన్టీఆర్ స్టేడియం ఆవరణలో పర్వతనేని విగ్రహానికి పూలమాలలతో నివాళులుర్పించిన కమిటీ సభ్యులు, సిబ్బంది..





**గుడివాడ,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** బుధవారం ఎన్.టి.ఆర్. స్టేడియం నందు పర్వతనేని జగన్మోహన రావు 20వ వర్ధంతి వేడుకలు జరిగాయి. ముందుగా ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, స్టేడియం జాయింట్ సెక్రటరీ కిలారపు రంగ ప్రసాద్, స్టేడియం కమిటీ జీవిత సభ్యులు పర్వతనేని ఆనంద్ లు పర్వతనేని జగన్మోహనరావు విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాస రావు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు ఆలోచనను పర్వతనేని జగన్మోహన రావు ఆచరణలో పెట్టి గుడివాడకు ఈ స్టేడియంను అందించారన్నారు. వారి ముందు ఆలోచన.. ఈ రోజు ఎంతో మంది క్రీడాకారులకు, పరిసర ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా ఈ స్టేడియంలో శిక్షణ తీసుకున్న ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచారని ఈ సంద ర్భంగా తెలియచేశారు. పర్వతనేని ఆనంద్ మాట్లాడుతూ మా నాన్నగారికి నందమూరి తారక రామారావుతో మంచి స్నేహబంధం ఉందనీ, ఈ క్రమంలో వారితో కలిసి ఈ స్టేడియంను నిర్మించడం జరిగిందన్నారు. వారీ అడుగు జాడలలో స్టేడియం కమిటీ కృషి చేస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, స్టేడియం సిబ్బంది, మరియు కోచెస్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో..** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కీ॥శే॥ పర్వతనేని జగన్మోహన్ రావు వర్ధంతి సందర్భంగా ఎస్.జి.ఆర్.కె.హై స్కూల్ (టౌన్ హై స్కూల్) 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే ప్యాడ్, స్కేలు, పెన్ను, పెన్సిల్, ఎరైజర్ వస్తువులను స్టేడియం కమిటీ మాజీ జాయింట్ సెక్రటరీ పర్వతనేని ఆనంద్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. వడ్లమూడి నరసింహారావు, బొప్పన రమేష్, దుక్కిపాటి సత్యభూషన్, బొగ్గరపు తిరుపతయ్య, కేశంశెట్టి అజయ్ కుమార్, మాకుల సత్యం, జాజుల తాతారావు, కంతేటి హరిబాబు, టౌన్ హై స్కూల్ ఉపాధ్యాయులు టి. సుగుణరావు లు పాల్గొన్నారు.

# జడ్పీ స్కూల్లో విద్యార్థినిలకు గ్యాస్ వినియోగ జాగ్రత్తలపై సేఫ్టీ క్లినిక్ అవగాహన

● గ్యాస్ బండల,విడి పరికరాల కొనుగోలు పై,వినియోగం పై అశ్రద్ధ వద్దు ● తగు జాగ్రత్తలు వహించండి ● పి ఎల్ పి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ పలు సూచనలు





**మార్కాపురం,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** గ్యాస్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సేఫ్టీ క్లినిక్ ను నిర్వహించడం జరిగింది. గ్యాస్ స్టవ్ ను ఏ విధంగా లైటర్ తో వెలిగించాలని రెగ్యులేటర్ ను ఏ విధంగా బిగించాలని తర్వాత గ్యాస్ స్టవ్ యొక్క నాబ్స్ ను ఆపివేసి రెగ్యులేటర్ ను కూడా ఆపివేయాలని బాలికలకు సూచించడం అయినది. గ్యాస్ స్టవ్ యొక్క పనితీరును గమనించుకోవాలని కంపెనీ వారి దగ్గర కొనుగోలు చేసినటువంటి ఐఎస్ఓ గుర్తింపు కలిగినటువంటి గ్యాస్ పైపులనే వినియోగించాలని వాటి మీద ఉన్నటువంటి తయారీ తేదీ సంవత్సరాన్ని చూసుకొని అప్పటి నుంచి రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసే లోగా నూతనంగా పైపును ఏర్పాటు చేసుకోవాలని ఈ విషయాన్ని విద్యార్థినులు అందరూ గమనించి తమ తల్లిదండ్రులకు తమకు తెలిసిన వారందరికీ కూడా తెలియపరచాలని పి.ఎల్. పి. ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పిన్నికల్ లక్ష్మి ప్రసాద్ యాదవ్ తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఉమా లు సహకరించి 250 మంది బాలికలకు ఈ విధంగా ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ చే అవగాహన సదస్సు ఏర్పాటు చేసినందుకు ఇండియన్ గ్యాస్ తరఫున వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# రాష్ట్రస్థాయి పోటీలలో మాంటిస్సోరి ఇం.మీ. విద్యార్థుల ప్రతిభ




**గుడివాడ,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** 8వ రాష్ట్రస్థాయి యూత్ బాల బాలికల బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ.. ఫిబ్రవరి 8 నుండి 11వ తేది వరకు పిఠాపురం లోని మునిసిపల్ హైస్కూలు నందు జరిగిన 8వ రాష్ట్రస్థాయి యూత్ బాల బాలికల బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ లో మాంటిస్సోరి విద్యార్థులు షేక్ అబ్దుల్ రెహమాన్ మరియు ఎ.శివ లు కృష్ణా జిల్లా జట్టుకు ఆడి, జట్టు రెండవ స్థానం సాధించడానికి దోహదపడ్డారు. విద్యార్థులకు పాఠశాల ప్రెసిడెంట్ వి. లక్ష్మి, కరస్పాండెంట్ పి.వి.వి.రమాదుర్గ, కార్యవర్గ సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేసారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. పద్మావతి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్, ఎమ్. సత్య అన్వేష లు విద్యార్థులు శుభాకాంక్షలు మరియు ఆశీస్సులు తెలియచేసారు.

# అష్టలక్ష్మి అమ్మవారీ మూల మంత్ర శాంతి హెూమం..





**గుడివాడ,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** జయగురుదత్త శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద జ్ఞాన బోధ సభ ట్రస్ట్ చినఎరుకపాడు గ్రామం నందు వేంచేసివున్నా శ్రీ అష్టలక్ష్మి అమ్మ వారి దేవాలయము నందు బుధవారం అమ్మవారికి మాఘ పౌర్ణమి సందర్భంగా పంచామృతాభిషేకము, సహస్రనామార్చన అనంతరం శ్రీ లక్ష్మీ గణపతి హెూమం, నవగ్రహ, సుదర్శన, మన్యు సూక్త నాగవల్లి సింధూర హెూమం, శ్రీ సూక్త సహిత పరివార సమేత, అలాగే అమ్మ వారీ మూల మంత్ర శాంతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ బొప్పుడి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జలబిందెలకు స్వాగతం పలికిన పోలీసులు..



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మునేటి నుండి బయలుదేరిన జలబిందెలు పోలీస్ స్టేషన్ ముందుకురాగనే జగ్గయ్యపేట సర్కల్ సీ ఐ వెంకటేశ్వర రావు, స్థానిక ఎస్ ఐ. అర్జున్, పోలీసులు జలబిందెలు నెత్తిన పెట్టుకుని జలబిందెలకు వారలు పోసి మొక్కులు తీర్చు కున్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ. లు శంకర్, నాగేశ్వర రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిన్నటి వరకు అడవి నేటి నుండి ప్లే గ్రౌండ్



**విస్సన్నపేట,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణం నిన్నటి వరకు అడవిని తలపించే విధంగా ఉండేది. ఎంపీడీవో చిన్న రాట్నాలు ఆదేశాలతో ప్లే గ్రౌండ్ గా అందరినీ ఆకర్షిస్తుంది. మార్నింగ్ వాకింగ్ చేసే వారికి ఆటలు ఆడుకునే వారికి ఆహ్లాదకరంగా ఉండేందుకు సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది.

# పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

**కాకినాడ,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) :** మార్చి 17 నుంచి ఏప్రిల్ 01 వరకు జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రెగ్యులర్ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలతో పాటు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై డీఆర్వో జె వెంకటరావు రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, ట్రెజరీ, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, ఆర్‌టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి17 నుంచి ఏప్రిల్ 01వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాల్లో 28,963 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు స్టోరేజ్



నిమిత్తం 25 పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మార్చి 17 నుంచి 28 వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి (ఓపెన్ ఎస్ఎస్‌సీ) పరీక్షలు, మార్చి 03 నుంచి 15 వరకు ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని డీఆర్వో తెలిపారు. ఈ పరీక్షలలు అన్ని జిల్లాలో సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమని చర్యలు చేపట్టాలన్నారు. రెగ్యులర్ పదో తరగతి పరీక్షలతో పాటు ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం పూట నిర్వహిస్తామన్నారు. ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 8873 మంది విద్యార్థులకు 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసేమన్నారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుంచి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్కు పంపేవరకు ప్రతి విషయంలోనూ వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్ష అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఏపీఎస్ఆర్‌టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని డిఆర్ఓ అధికారులకు సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ జేఎస్వీ భాస్కర రావు, జిల్లా విద్యాశాఖాధికారి పీ రమేష్, డిప్యూటీ జెడ్పీ సీఈవో రామ్మోహన్, డీటీసీ కె.శ్రీధర్, పోస్టల్ పీఆర్ఐపీ కె.ప్రసాద్ రావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి పి సాయివెంకట రమణ, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించాలి..

● రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి ● వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటించాలి ● ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) : పంటల సాగు వ్యయాన్ని తగ్గించి, అధిక దిగుబడులతో పాటు మెరుగైన ఆదాయాలు పొందాలనే లక్ష్యంతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. జగ్గయ్యపేట మండలంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఇందులో భాగంగా అనుమంచిపల్లి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని.. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు, ఉపయోగిస్తున్న ఎరువులు, వాటి లభ్యత తదితర వివరాలను రైతులను అడిగారు. రోజువారీ వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు అవసరాలేంటో తెలుసుకున్నారు. వ్యవసాయ యంత్ర పరికరాల అవసరాన్ని, కోతుల బెడద గురించి రైతులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులు తాము సాగుచేస్తున్న పంటలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించేలా రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అగ్రి కనెక్ట్ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులను పొలానికి తీసుకెళ్లి ఇప్పటినుంచే పంటలు, నేలలు, భూసారం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.

**పూర్తిస్థాయిలో పనిచేసేలా ఎస్‌డబ్ల్యూపీ కేంద్రాలు:** కలెక్టర్ లక్ష్మీశ జగ్గయ్యపేట మండలంలోని పోచంపల్లి గ్రామంలోని ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని (ఎస్‌డబ్ల్యూపీసీ) పరిశీలించారు. సేంద్రియ ఎరువు తయారీ ప్రక్రియను పరిశీలించారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కార్యకలాపాలు కొనసాగించాలని ఆదేశించారు. జిల్లాలో 286 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న 264 ఎస్‌డబ్ల్యూపీసీలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చూస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్రాలు లేని 22 గ్రామ పంచాయతీల్లో వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఏవైనా మరమ్మతులు అవసరమైతే వెంటనే పూర్తిచేసి, నిర్వహణలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లోనూ వర్మీ సీడింగ్ జరిగేలా అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ పోచంపల్లి గ్రామంలో డీఎంఎఫ్ నిధులతో చేపట్టిన 2.5 కి.మీ. బీటీ రోడ్డును పరిశీలించారు. రోడ్లకు సంబంధించిన కొలతలు, రికార్డులను పరిశీలించారు. పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, పంచాయతీ రాజ్ ఎస్ఈ జెడ్ రమేష్, వ్యవసాయ శాఖ ఏడీ భవాని, మండల వ్యవసాయ అధికారి వి.వరలక్ష్మి తదితరులున్నారు.

# ప్రతి గామపంచాయతీ రూ. 300 దినసరి వేతన లక్ష్యాన్ని చేరుకోవాల్సిందే..

● ఉపాధి హామీ పథకం ప్రతి అంశంలోనూ పురోగతి కనిపించాలి ● సిబ్బంది పనితీరులో బాధ్యతా రాహిత్యం కనిపిస్తే చర్యలు తప్పవు ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు దినసరి సగటు వేతనం రూ. 300 హక్కుగా పొందేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సరైన ప్రణాళికతో పనులు చేపట్టేలా వ్యవహరించాలని, ప్రతి గ్రామ పంచాయతీలోనూ పురోగతి కనిపించాలని, సిబ్బంది పనితీరులో బాధ్యతా రాహిత్యం కనిపిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలం వారీగా, గ్రామపంచాయతీ వారీగా చేపడుతున్న పనులు, హాజరవుతున్న కూలీలు, సగటు వేతనం తదితర అంశాలను సమీక్షించారు. ఈ ఏడాది జనవరితో పోల్చితే ఫిబ్రవరి నాటికి కొన్ని మండలాలు, గ్రామపంచాయతీల్లో సగటు వేతనంలో పెరుగుదల కనిపించిందని, పథకం అమల్లో మిగిలిన మండలాలు, గ్రామపంచాయతీలు కూడా లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు క్రియాశీలంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

**ఎంఎస్ఎంఈ సర్వేను వేగవంతం చేయాలి:** రాష్ట్ర పారిశ్రామిక శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) సర్వేలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. పోటీతత్వ, ఆరోగ్యకర పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం, పారిశ్రామిక యూనిట్ల అవసరాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో సాంకేతిక వినియోగం, నిర్వహణ నైపుణ్యాల్లో లోపాలను గుర్తించి, సరిదిద్దేందుకు కూడా సర్వే ఫలితాలు దోహదం చేస్తాయన్నారు. ఇప్పటివరకు 28,816 యూనిట్ల సర్వే పూర్తయిందని, మిగిలినవాటి సర్వేను కూడా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సర్వేను వేగవంతం చేసేందుకు ఎప్పటికప్పుడు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి మార్గనిర్దేశం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదేవిధంగా పీఎం విశ్వకర్మ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన వారం రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. నరేగా-పల్లెపండగ కింద పశువుల షెడ్లకు సంబంధించి 746 పనులు మంజూరు కాగా 451 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సీసీ రోడ్లకు సంబంధించి 612 పనులు మంజూరు కాగా 49.51 శాతం మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన రోడ్లను కూడా నెలాఖరులకు పూర్తిచేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. రైతులకు సంజీవని వంటి పంట పొలాల్లో నీటి కుంటల (ఫార్మ్ పాండ్స్)పై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి ఒలింపిక్సులో స్వర్ణ పతకం సాధించేలా ప్రోత్సహిస్తాం : ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్




నాగాయలంక/అవనిగడ్డ,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) : జల క్రీడల్లో గాయత్రి ఓలింపిక్సుకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి పతకం సాధించటమే ధ్యేయంగా ప్రోత్సాహం అందిస్తామని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం నాగాయలంకలో కృష్ణానది ఒడ్డున వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ఫుడ్ కోర్ట్ ప్రాంగణంలో గ్రామ అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో జల క్రీడల జాతీయ స్థాయి స్వర్ణ పతక విజేత నాగిడి గాయత్రికి పౌర సన్మానం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మంచు కరిగి నదిలో కలిసే నదీ జలాల్లో ప్రాణాలు పణంగా పెట్టి పేదరికాన్ని సహిస్తూ లక్ష్య సాధనలో పురోగమిస్తూ జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించిన గాయత్రి తెలుగు జాతికే కాకుండా దేశానికే కీర్తి కిరీటంలా నిలిచిందన్నారు. ఇంతటి గొప్ప ప్రతిభ ఉన్న గాయత్రిని సీఎం చంద్రబాబు గుర్తించి ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపారని, త్వరలో ఆహ్వానించి ప్రోత్సాహం అందిస్తారని తెలిపారు. మత్స్యకారుల సొత్తు అయిన సాహసాన్ని తన ఊపిరిగా ఆయుధంగా మార్చుకుని ఎదుగుతున్న గాయత్రి కారణంగానే మళ్ళీ నాగాయలంక జల క్రీడల కేంద్రం పట్టాలెక్కుతుందన్నారు. ఈ కేంద్రానికి కోచ్ కూడా గాయత్రి అయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి స్వర్ణ పతక విజేత నాగిడి గాయత్రికి, జాతీయ స్థాయి కాంశ్య పతక విజేత నాగిడి రాజేష్ లను, జాతీయ స్థాయి గుర్తింపు పొందిన దివిసీమ కవి జీ.సూర్యనారాయణలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, గ్రామ అభ్యుదయ కమిటీ పెద్దలు ఘనంగా సన్మానించారు.

# తహసీల్దార్ రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకం

● గత ఏడాది ఫిబ్రవరి 2 వ తేదీ హత్యకు గురైన రమణయ్య భార్య అనూష డిప్యూటీ తహసీల్దార్ గా నియామకం
● ప్రత్యేక చర్యలు తీసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు
● మంత్రి అచ్చెన్నాయుడుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అనూష

విజయవాడ,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) : విశాఖపట్నంకు చెందిన తహసీల్దార్ రమణయ్య గత ఏడాది ఫిబ్రవరి 2 వ తేదీ హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో రమణయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని, రమణయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎన్నికల ముందు ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ హత్యకు గురైన రమణయ్య భార్య అనూషను డిప్యూటీ తహసీల్దార్ గా నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకంలో భాగంగా డిప్యూటీ తహసీల్దార్ గా నియమించేందుకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా కృషి చేశారు. తమను ఆదుకుని, న్యాయం చేసినందుకు మంత్రి అచ్చెన్నాయుడుకు, ప్రభుత్వానికి డిప్యూటీ తహసీల్దార్ అనూష కృతజ్ఞతలు తెలిపారు.

# నేత్రదానం కొరకు ముందుకు వస్తున్న కుటుంబ సభ్యులు



తిరుపతి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) : ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి లో ఎం . లీలావతి గుండెపోటుతో చికిత్స పొందుతూ మరణించారు, చనిపోయిన ఎం .లీలావతి సుమారు 61 సంవత్సరాలు. అయితే లీలావతి కొడుకు ఎం సిద్ధారెడ్డి తన తల్లి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చినట్లు రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుయా కంటి విభాగము విభాగాధిపతి డాక్టర్. చలపతి రెడ్డి అధ్వర్యంలో నేత్రాలను సేకరించి నేత్ర విభాగ, నేత్ర నిధి బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగినది. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు, చనిపోయిన వ్యక్తి కొడుకు ఎం .సిద్ద రెడ్డి సమ్మతితో ఆమె నేత్ర లు తీసుకోవడం జరిగినది. వెంటనే నేత్ర విభాగ టెక్నీషియన్ ఎస్ .రమేష్, నేత్రాలను సేకరించి, నేత్ర బ్యాంకులో భద్ర పరిచారని తెలియజేశారు. పుర ప్రజలు ఎవరైనా నేత్ర దానం చేయాలంటే ఈ క్రిందిఫోను నెంబర్ కు సంప్రదించవచ్చును సెల్ నెంబర్: 8500880126. ఈ కార్యక్రమంలో ఎల్.వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఎస్ .రమేష్,మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ.వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం కోసమే జనసేనపార్టీలో చేరాను - సామినేని ఉదయభాను

● మైలవరం లో జనసేన నాయకులతో సమావేశమైన సామినేని










మైలవరం,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) : పవన్ కళ్యాణ్ నాయకత్వం లో పనిచేయాలన్న ఉద్దేశంతోనే జనసేన పార్టీలో చేరానని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. మైలవరం నియోజకవర్గ కేంద్రంలోని జనసేనపార్టీ కార్యాలయం లో జనసేనపార్టీ మైలవరం నియోజక వర్గ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)తో కలిసి బుధవారం జనసేన నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడు తూ ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో ఏ పంచాయతీరాజ్ శాఖ మంత్రి చేయలేని అభివృద్ధిని పవన్ కళ్యాణ్ చేసి చూపి స్తున్నారని కొనియాడారు. ఈనెల 16 వ తేదీన విజయవాడ లో జరగనున్న జిల్లాస్థాయి సమావేశానికి జనసైనికులు అందరూ హాజరు కావాలని పిలుపుని చ్చారు. అక్కల గాంధీ మాట్లాడుతూ మాలాంటి వారందరికీ కూడా పొలిటికల్ గా ఉదయభాను రోల్ మోడల్ అని అన్నారు. అనంతరం వివిధ పార్టీల నుంచి 30 మందికి పైగా జనసేనపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఉదయభాను ను పార్టీ శ్రేణులు ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్,జిల్లా సెక్రటరీ చింతల లక్ష్మీకుమారి, జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,ఉపాధ్యక్షులు పడిగల ఉదయ్,మైలవరం టౌన్ అధ్యక్షులు గజరావు శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు జీ.వీ.రవితేజ, వై.ఎన్.ఆర్ మరియు మండల నాయకులు,జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

# దంత సమస్యల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందాలి

● క్రమ పద్ధతిలో దంత దావనం జరగాలి ● పుక్కిలి పట్టడం ఎంతో మేలు ● నోటిలో పిన్నీసులు, పెన్నులు పెట్టరాదు ● దంత సంరక్షణతో గుండె పదిలం ● శ్రీ భాను స్మైల్ దంత వైద్యశాల నిర్వహకులు ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ దేవిశెట్టి దినేష్ బాబు ● కుమార్ సీబీఎస్ఈ విద్యా సంస్థల అధినేత పివి కుమార్




నూజివీడు,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) : నూజివీడు పట్టణ పరిధిలోని కుమార్ సీబీఎస్ఈ పాఠశాలలో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ భాను స్మైల్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ దేవిశెట్టి దినేష్ బాబు మాట్లాడు తూ విద్యార్థి దశలోనే దంతాల పరిరక్షణపై అవగాహన పెంపొందాలన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రతి వ్యక్తి రెండు పర్యాయాలు దంత పరిశుభ్రత చేయడం ఎంతో అవసరమన్నారు. దంతాలను పరిశుభ్రం చేసుకునే విధానాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించారు. దంతాల పరిరక్షణతో గుండె కూడా ఎంతో పదిలంగా ఉంటుందని సోదాహరణంగా వివరించారు. దంత సంబంధ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. పాఠశాల వ్యవస్థాపకులు పివి కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం పదిలంగా ఉంటేనే విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించటం జరుగుతుందన్నారు. ప్రధానంగా ప్రతి ఒక్కరూ ఆహారాన్ని నోటి నుండి తీసుకుంటామని, నోరు ఎంత పరిశుభ్రంగా ఉంటే అంత ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందనేది సామెతని.... నోరు ఆరోగ్యంగా ఉంటే పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారనేది ఆరోగ్య సూత్రంగా ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. వైద్యులు సూచిస్తున్న మేరకు దంత పరిశుభ్రత, దంత పరిరక్షణపై విద్యార్థి దశ నుండి శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులే తల్లిదండ్రులకు దంతాల పరిరక్షణపై అవగాహన కల్పించి, వారి ఆరోగ్యానికి దోహదపడాలన్నారు. యదాలాపంగా నోటిలో పిన్నీసులు, పెన్నులు పెట్టడం వలన దంతాల పటిష్టత దెబ్బతింటుందన్నారు. మంచి ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి అన్నారు. విద్యార్థులను పెడదారి పట్టించేందుకు సమాజంలో అనేకమంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారని, వాటికి దూరంగా క్రమశిక్షణతో ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనం కండిషనే కాదు, మనం కూడా కండిషన్ లో ఉండాలి

● తరచు వైద్య పరీక్షలు చేయించుకోవాలి ● వాహనాలు నడిపేవారు విధిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని :- ఆర్టీవో కే. వెంకటేశ్వరరావు




గన్నవరం,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) : గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న వాహన పటుత్వ కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆర్టీఓ వెంకటేశ్వరరావు ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ వాహనాలను కండిషన్ లో ఏలా అయితే ఉంచుతామో, అలానే వాహనాలు నడిపే డ్రైవర్లు కూడా మీ ఆరోగ్యాన్ని కండిషన్లో ఉంచుకోవాలన్నారు. తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటే ఏదైనా సమస్య ఉన్నా కూడా ముందుగానే తెలుస్తుంది అన్నారు. ఆరోగ్యం బాగుంటేనే సక్రమంగా వాహనాన్ని నడపగలుగుతారని ఆయన చెప్పారు. రహదారి భద్రత మసోత్సవాలు సందర్భంగా డ్రైవర్లకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని వెంకటేశ్వరరావు తెలిపారు. వైద్య పరీక్షల ద్వారా సమస్యలను గుర్తించిన డ్రైవర్లను ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు పొందాలని చెప్పామన్నారు. ఆయుష్ హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు గోపాలకృష్ణ మాట్లాడుతూ.. గుండె సంబంధిత రోగాలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. ముందుగా పరీక్షలు చేయించుకుని మందులు వాడితే ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. కార్మికులకు వైద్య సేవలు అందించడానికి తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు మందులను సంధ్య కంటి ఆసుపత్రి సౌజన్యంతో అందించమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు వై. నాగేశ్వరరావు, వి పద్మాకర్, జి.వి.ఎస్. ఎన్. మూర్తి, శివరాం గౌడ్, ఉదయ శివప్రసాద్, డివి రమణ, ఎండి అలీ పాల్గొన్నారు. ఆయుష్ హాస్పటల్, గుండె వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ చౌదరి, సోమశేఖర్, సంధ్య కంటి ఆసుపత్రి వైద్యులు అనురాధ, మంగపతి కార్మికులకు వైద్య సేవలు అందించారు.

# రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త




విజయవాడ, ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) : ముస్లింలకు రంజాన్ మాసం పరమ పవిత్రమైనది. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసం ఉంటూ దీక్ష ఆచరిస్తారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. త్వరలోనే రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ముస్లిం ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగ విధుల నుంచి గంట ముందుగా వెళ్లేందుకు అనుమతి మంజూరు చేసింది. మార్చి 2వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గంట ముందుగా వెళ్లేందుకు వెసులుబాటు కల్పించింది. అన్ని రకాల ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులకు ఈ వెసులుబాటు వర్తిస్తుందని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# భక్త జనసంద్రంతో పోటెత్తిన హంసల దీవి సాగర తీరం



కోడూరు,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) : మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా హంసలదీవి పవిత్ర సింధూ స్నానాలు ఆచరించేందుకు హంసలదీవి సముద్ర తీరం వద్ద భక్తుల పోటెత్తారు. బుధవారం వేకువ జాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి సాగర తీరంలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188